RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 84 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 16 సోమవారం,జూన్,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# నాగర్ కర్నూల్ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కలెక్టర్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఏడాది పాలనపై ప్రత్యేక కథనం.







నాగర్ కర్నూల్ జిల్లా జూన్ 15 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం): విపత్తులను సైతం సమర్థవంతంగా ఎదుర్కొంటూనే, జిల్లా అభివృద్ధిని పరుగులు పెట్టించేలా కలెక్టర్ ఏడాది పాలన,బాధ్యతలు చేపట్టిన రోజే తాను పేద గిరిజన కుటుంబం నుంచి వచ్చానని, ప్రభుత్వ పాఠశాలలో చదివి ఐఏఎస్ అయ్యానని,ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తానని,జిల్లాలో గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేస్తా అంగన్ వాడి నుంచి ఆసుపత్రి వరకు ప్రత్యక్ష తనిఖీలు,జిల్లాలో సమర్థవంతమైన పాలనకు నాంది ఉద్యోగులు ప్రజలకు జవాబుదారీగా ఉండేలా పరిపాలన కొనసాగిస్తామని ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఐఏఎస్ ఏడాది పాలనపై ప్రత్యేక నివేదిక,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాలో మూడు పర్యాయా పర్యటనలు విజయవంతం చేయడంలో కీలక భూమిక పోషించారు.నాగర్ కర్నూల్, జూన్ 16, 2025 నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టి సరిగ్గా ఏడాది పూర్తయిన సందర్భంగాన్జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఐఏఎస్ పాలనారంగంలో తనదైన ముద్రను పదిలంగా వేశారు. తన నిబద్ధత, దార్శనికత, మరియు కఠోర శ్రమతో జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, ప్రభుత్వ పథకాల అమలులో ఆదర్శంగా నిలుస్తున్నారు. జిల్లాలో కలెక్టర్ గా భాద్యతలు తీసుకున్న మరుసటి రోజు నుంచే ప్రతి పనిలోనూ తన తనదైన శైలిలో ఉత్తమంగా ఉండేలా ప్రయత్నం చేస్తున్నారు. సమీక్షలు సమావేశాలు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పరిశీలన, వివిధ మండలాలలోని గురుకుల, ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ, అంగన్ వాడి సెంటర్లను, పల్లె దవాఖానలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలను పరిశీలిస్తున్నారు. విధులను సమర్థవంతంగా నిర్వర్తించి, ఈ ఏడాది పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో గత సంవత్సరం జిల్లా 23వ స్థానం నుండి, 13వ స్థానానికి చేరుకునేలా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కృషి ప్రత్యేకమైనది. తనదైన శైలిలో ఉత్తమంగా పాలన కోసం తాను క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టి, అధికారులను పరుగులు పెట్టిస్తూనే, ఊహించని విపత్తులు అధిక వర్షాల వరదలు, ఎస్ఎల్బీసీ వంటి విపత్తులను సైతం సమర్థవంతంగా ఎదుర్కొంటూనే జిల్లా అభివృద్ధికి నిర్విరామంగా, అహర్నిశలు కృషి చేస్తున్న నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పై జిల్లా పౌరసంబంధాలశాఖ ప్రత్యేక కథనం.ప్రజా ప్రభుత్వం కార్యక్రమాలను విజయవంతముగా నిర్వహిస్తూ ప్రజాపాలన – ప్రజావిజయోత్సవాల ఘనంగా చేపట్టారు. భూ భారతి, నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం పై అన్ని మండల కేంద్రాల్లో విజయవంతంగా అవగాహన సదస్సుల నిర్వహింపజేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం మరియు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా క్యాంటీన్లు ప్రారంభం.. విజయవంతంగా నిర్వహణ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించారు.జిల్లాలో పేద ప్రజల విద్య, వైద్యం, సంక్షేమం, అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ పెడుతూనే ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా, పకడ్బందీగా అమలు చేస్తూ సమర్థవంతమైన పాలనను అందిస్తున్నారు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్. జిల్లాలో తన బాధ్యతలు స్వీకరించిన తొలినాళ్ల నుంచే అన్ని రంగాలపై దృష్టి సారిస్తూ, పాలనలో తనదైన ముద్ర వేస్తున్నారు. మొదటిగా విద్యా వ్యవస్థను ప్రాధాన్యతగా తీసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు స్వయంగా వెళ్లి విద్యార్థులతో మమేకమై, క్లాసులు నిర్వహించడం ద్వారా వారికి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్నారు. “విద్య అనేది సామాజిక మార్పుకు నాంది కావాలి” అనే నినాదాన్ని అనుసరిస్తూ.. విద్యార్థులకు లక్ష్యం వైపు స్పష్టత ఇవ్వడం, శ్రద్ధ పెరగడం కోసం వారు తీసుకుంటున్న చర్యలు పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.విద్యే మార్పుకు నాంది అని ప్రభుత్వ విద్య సంస్థలను ఆకస్మిక తనిఖీ చేస్తూ పాఠాలు బోధిస్తూ జిల్లా కలెక్టర్ వివిధ ప్రభుత్వ విద్య సంస్థలను ఆకస్మిక తనిఖీ చేస్తూ పాఠాలు బోధిస్తూ విద్యాలయాల్లో వసతులు పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైన్సు, మ్యాథ్స్, ఇంగ్లీష్ తదితర పాఠాలు బోధిస్తూ వారిని వివిధ ప్రశ్నలు అడుగుతూ ప్రోత్సహిస్తున్నారు. లక్ష్యం వైపు స్పష్టతను ఇస్తూ భవిష్యత్ ప్రణాళికపై మార్గదర్శిగా నిలుస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మాదిరిగా రైతుకు రెండు లక్షల రుణమాఫీ పథకాన్ని ఇప్పటి వరకు 2 లక్షల రూపాయల వరకు ఉన్న రైతులకు రుణమాఫీ చేశారు. బ్యాంకులో రైతులు ఎలాంటి ఇబ్బంది పడకుండా ఆకస్మికంగా బ్యాంకులను కూడా సందర్శిస్తూ రైతుల బాధ తెలుసుకున్నారు. రైతులను యిబ్బందులకు గురి చేయవద్దని బ్యాంకు ఉద్యోగులకు సూచిస్తూనే, రైతులకు ఇబ్బంది కలిగించకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సకాలంలో ఏర్పాటు చేశారు.జిల్లా చరిత్రలోనే ఇప్పటివరకు కొనుగోలు చేయని విధంగా రైతుల నుండి ఈ సంవత్సరం గణనీయంగా వరి కొనుగోలు ప్రక్రియను చేపట్టడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇప్పటివరకు కొనుగోళ్ల ప్రక్రియను 90% పూర్తి చేశారు. ఇలా కలెక్టర్ అనేక మార్పులకు శ్రీకారం చుడుతున్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయడం కోసం డిపీఎంలు, ఏపీఎంలు, సీసీలు, మండల సమాఖ్య ప్రెసిడెంట్, సెక్రటరీలతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు, అదేవిధంగా గ్రామపంచాయతీలను నిరంతరం తనిఖీలు చేపట్టి, పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని గ్రామపంచాయతీ భవనాలు, మరుగుదొడ్ల ఏర్పాటు, గ్రామపంచాయతీలో సమస్యల పట్ల దృష్టి సారించాలని వాటర్ శుభ్రం చేయాలని జిల్లాలో గల 461 గ్రామపంచాయతీలను ప్రత్యేక అధికారులు, ఎంపీడీవో లు, ఎంపీవో లు పర్యవేక్షణతో పాటు తనిఖీలు చేపట్టాలని, జిల్లాలో రైతులకు ఎరువులు విత్తనాల కొరత లేకుండా రైతులకు మెరుగైన సేవలు అందించాలని వ్యవసాయ అధికారులకు సూచించి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్వయంగా ఎరువుల దుకాణాలను పరిశీలిస్తున్నారు. కలెక్టర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి తో పాటు, మండలాలలోని ప్రభుత్వ హాస్పిటల్స్ ను, అంగన్వాడి సెంటర్లను, ప్రభుత్వ పాఠశాలలను, నర్సరీలను ఆకస్మికంగా సందర్శిస్తున్నారు. రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని సూచిస్తూ సాధారణ కాన్పులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని, ఆరోగ్య సమస్యలతో వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులకు సూచిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్యరంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, ఆసుపత్రిలో రోగులకు మంచి నాణ్యమైన వైద్యం అందాలని, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆసుపత్రిలో వచ్చిన రోగులను కలెక్టర్ వైద్య సేవల గురించి అడిగి తెలుసుకుంటున్నారు. జిల్లా హాస్పిటల్ లో ఐసీయూలో బెడ్స్, డ్రగ్స్ అలాగే నిరంతరం శానిటేషన్ చేపట్టాలని అలాగే ప్రసూతి కోసం వచ్చే గర్భిణీలకు ఎక్కువగా సాధారణ కాన్పులు ప్రాధాన్యతను కల్పించేలా కృషి చేశారు.ఆసుపత్రులలో ఎక్కడ కూడా మందుల కొరత లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. జిల్లా ఆసుపత్రిలోని జనరల్ క్యాజువాలిటి, ఆర్థో వార్డులను తనిఖీ చేసి రోగులతో అందుతున్న వైద్యం సేవల గురించి అడిగి తెలుసుకుంటున్నారు. జిల్లాలో నెలకొన్న సమస్యల పైన ప్రధానంగా దృష్టి సారించి తెలుసుకుంటున్నారు. జిల్లాలోని పాఠశాలకు, గురుకులాలను వెళ్లి విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ, మధ్యాహ్నం భోజనాలను విద్యార్థులకు అందించే విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించడం విశేషం. అంగన్ వాడి సెంటర్లను పరిశీలిస్తున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు, వివిధ శాఖల ఉద్యోగుల పై చర్యలు చేపడతామని తన పర్యటనలోనే హెచ్చరికలు జారీ చేస్తున్నారు. కలెక్టరేట్లో అధికారులు సమయపాలన పాటించాలని బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టారు.జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులతో ప్రభుత్వ నిబంధనల మేరకు పక్కా ప్రణాళికతో పారదర్శకంగా పథకాలు అమలు చేయాలని, ప్రభుత్వ పథకాలు జిల్లాలోని ప్రతి మారుమూల గ్రామంలో చేరాలని అలాగే చేపట్టిన పాలమూరు రంగారెడ్డి, మహాత్మ గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల, మార్కండేయ, నల్లమల్ల ఎత్తిపోతల పథకాల నీటిపారుదల ప్రాజెక్టుల పనులకు, కావలసిన భూసేకరణ పనుల పురోగతిపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి భూ సేకరణ ప్రక్రియను చివరి దశకు తీసుకువచ్చారు. ఎలాంటి సమస్యలు ఉన్నా సత్వరమే పరిష్కరించాలని సూచిస్తున్నారు. ప్రతి అధికారి, గ్రామ స్థాయి సిబ్బంది, పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని, ప్రతి పనిలో ప్రజా భాగస్వామ్యం ఉండాలని, పథకాల అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని తెలియజేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి చట్టం అమలు పై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు.అధికార యంత్రాంగానికి సరైన దిశానిర్దేశం చేసి పాలనపై పట్టు సాధించారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి పథకంపై పూర్తి స్థాయిలో అధికార యంత్రాంగాన్ని నిమగ్నం చేశారు. పలు శాఖలలో అకస్మిక తనిఖీలు నిర్వహించి సమయపాలన పాటించేలా చర్యలు చేపట్టారు. జిల్లాలో అన్ని శాఖలలో పాలనపై తన దైన శైలిలో ముద్ర వేశారు. గత అనుభవాల దృష్ట్యా ప్రతి పథకం అమలుకు ముందస్తు ప్రణాళికలతో విజయవంతానికి కృషిచేశారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి కుల గణన కుటుంబసర్వే, రైతు రుణమాఫీ, భూ భారతి నూతన చట్టం, ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం, ఇందిరా మహిళా శక్తి పథకం, గురుకులాల్లో విద్యార్థులకు నూతన మెనూ, జిల్లాలో ఇంటర్, పదవ తరగతి పరీక్షలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాలో మూడు పర్యాయా పర్యటనలు విజయవంతం చేయడంలో కీలక భూమిక పోషించారు.అలాగే ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చారు. జిల్లా కేంద్రానికి స్థానిక సమస్యలపై జిల్లా వ్యాప్తంగా ప్రజలు వివిధ రకాల ఫిర్యాదులు తో జిల్లా కేంద్రానికి అధిక సంఖ్యలో రావడంతో మండల, డివిజన్ స్థాయిలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి అక్కడి కక్కడే సమస్యలను పరిష్కరించేందుకు కలెక్టర్ ప్రత్యేక చొరవచూపుతున్నారు.ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు సొరంగంలో ప్రమాదం జరిగిన కొన్ని గంటల్లోనే ప్రమాద స్థలానికి చేరుకొని సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదికలు ఇస్తూనే సహాయక చర్యలను ముమ్మరం చేశారు. సహాయక చర్యలను 24 గంటల పాటు అక్కడే ఉంటూ సహాయక చర్యలను పర్యవేక్షిస్తూ నే, సహాయక చర్యలో పాల్గొని బృందాలకు ధైర్యాన్ని నింపుతూ నిర్విరామంగా పనిచేశారు.ప్రకృతి విపత్తులు, అకాల ప్రమాదాలను సైతం సమర్ధవంతంగా ఎదుర్కొంటూనే , జిల్లా ప్రజలకు విజయవంతంగా రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు. నల్లమల్ల ప్రాంతంలోని చెంచుల సంక్షేమం, అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా కార్యాచరణ రూపొందించారు. చెంచుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి జనజా తి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పీఎం జన్మన్ యోజన) పథకం ద్వారా 88 చెంచుపెంటల్లో 11 రకాల కార్యక్రమాలు విడతల వారీగా చేపట్టారు. చెంచు పెంటల్లో 1,030 ఇళ్ల నిర్మాణం ప్రతిపాదించి, పనులు ప్రారంభించారు. కొంతమంది చెంచులకు కిసాన్ క్రెడిట్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డులు, ఆధార్ కార్డులు అందజేశారు. ప్రత్యేకంగా మెడికల్ వాహనం ఏర్పాటు చేశారు. మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పంపించారు. చెంచుపెంటల్లో నివసించే ప్రజల విద్యా అభ్యున్నతికి కలెక్టర్ ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు.జిల్లా కలెక్టర్ దక్షతకు, నిబద్ధతకు ప్రతీకగా నిలిచారు. గత ఏడాదికాలంలో కలెక్టర్ పరిపాలనలో అద్భుతమైన మార్పులను తీసుకువచ్చారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడంలో ఆయన చూపిన చొరవ ప్రశంసనీయం. ప్రతి ఫిర్యాదును వ్యక్తిగతంగా పరిశీలించి, అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ, జవాబుదారీతనాన్ని పెంచడంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, కృషి చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకతను పెంపొందించడం, అవినీతికి తావు లేకుండా చూడటం ఆయన ప్రధాన లక్ష్యాలుగా నిలిచాయి.ఇందిర సౌర గిరి జల వికాస పథకం ద్వారా పోడు భూములను వ్యవసాయ యోగ్యంగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఇందిర సౌరగిరి జలవికాసం పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు.

ఈ పథకం ప్రారంభం ఏర్పాట్లను అతి తక్కువ సమయంలోనే క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తీసుకున్న చర్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సైతం జిల్లా కలెక్టర్ ను అభినందించారు.మంత్రుల నుంచి ప్రశంసలు అందుకుంటూ రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన, ఆదేశాల మేరకు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందేలా ఉమ్మడి జిల్లా ఇన్ చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్సీ కూచూకుళ్ళ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ రాజేష్ రెడ్డి, డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, ల తో నిరంతరం సమన్వయం చేసుకుంటూ వారి ప్రశంసలు అందుకుంటూ నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలకు సుపరిపాలన అందిసున్నారు.

# నాగర్ కర్నూల్ ఎమ్మెల్యేకు గవర్నర్ చేతుల మీదుగా ప్రశంస అవార్డు



నాగర్ కర్నూల్ జిల్లా జూన్ 15 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) అత్యదిక బ్లడ్ యూనిట్స్ సేకరించినందుకుగాను తెలంగాణ రెడ్ క్రాస్ సోసైటి వాళ్ళు ఈరోజు ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా అవార్డు నాగర్ కర్నూల్ జిల్లా తరపున అత్యదిక బ్లడ్ యూనిట్స్ సేకరించినందుకుగాను తెలంగాణ రెడ్ క్రాస్ సోసైటి వాళ్ళు తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా అవార్డును నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నాగర్ కర్నూల్ నియోజకవర్గ అభిమానులకు కార్యకర్తలకు మీ వల్లనే ఈ గౌరవం దక్కిందని కొనియాడారు.



# విద్వేషాలు ఉద్రిక్తతలే మోడీ ఆయుధాలు

• బిజెపి పాలనలో దిగజారిన దేశప్రతిష్ఠ: సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ





కొల్లాపూర్ జూన్ 15 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) సిపిఎం పార్టీ జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ఈనెల 14, 15 తేదీలలో రేమద్దుల గ్రామంలో సిపిఎం పార్టీ జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు బాల్ రెడ్డి ప్రిన్సిపాల్ గా వ్యవహరిస్తూ క్లాసులను నిర్వహిస్తున్నామనితెలిపారు. ఈ క్లాసులకు ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ గారు హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్వేషాలు ఉద్రిక్తతలే మోడీ ఆయుధాలని, బిజెపి పాలనలో దిగజారిన దేశ ప్రతిష్ట, బీజేపీ పాలనపై ప్రజలలో తీవ్ర అసంతృప్తి పెరిగింది, పోరాటాలతోనే ప్రజా సమస్యల పరిష్కారమని, వర్గ పోరాటం ద్వారా పార్టీని బలోపేతం చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సభ్యులు పనిచేయాలని. రాష్ట్రంలో దేశంలో అన్ని రకాల ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. ఈ సమస్యలు పరిష్కారానికి ప్రతి సభ్యుడు, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రైతుల కల్తీ విత్తనాలను అరికట్టాలని, ఎరువులు రైతులకు సబ్సిడీతో అందించాలన్నారు. బోనస్ వెంటనే వేయాలని. నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని ఈ సమస్యలపై ప్రజలు పోరాటాల ద్వారా పరిష్కారం అయ్యేటట్లు పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల తరఫున ప్రజా సమస్యల పట్ల నికరంగా నిలబడేది సిపిఎం కార్యకర్తలు అని అన్నారు. ప్రజా దోపిడికి వ్యతిరేకంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని. అన్ని రకాల ప్రజలను. పెట్టుబడిదారులు దోపిడీ చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగారుతో విధ్వంసం సృష్టించే విధంగా ప్రయత్నం చేస్తుంది. ఒకవైపు పాకిస్తాన్ తో యుద్ధం ఆపి, చర్చలు చేస్తామంటున్నారు. అదే మన భారత దేశంలో మావోయిస్టులు కేంద్ర ప్రభుత్వం తో శాంతి చర్చలకు సిద్ధమని చెప్పిన వినకుండా నిర్బంధంగా ఎన్కౌంటర్లు జరుగుతుందని. వెంటనే ఆపరేషన్ కగార్ ఆపాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇజ్రాయిల్ మారను హెూమ యుద్ధాన్ని తక్షణమే ఆపాలని 19న పాలస్తీనా సంఘీభావ దినాన్ని జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వర్షాకాలం ప్రారంభం అయింది రైతులు వ్యవసాయానికి సిద్ధమయ్యారు ఇప్పటికి రైతు భరోసా అందక ప్రైవేటు వడ్డీల వైపు ఆలోచన చేస్తున్నారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతు ఖాతాలో రైతు భరోసా డబ్బులు జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులు పోరాటాలతో పాటు పంచాయతీ ఎన్నికలలో ప్రజల పక్షాన పోరాటం చేసే ఎర్రజెండా పార్టీలను స్థానిక ఎన్నికల్లో గెలిపించాలని ఆ రకంగా కార్యకర్తలంతా సిద్ధం కావాలని వారి పిలుపునిచ్చారు. ముందుగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఎండి జబ్బార్ పార్టీ నిర్మాణం పని పద్ధతులు పై క్లాస్ బోధించడం జరిగింది. ప్రజా పోరాటాలు చేసి , పార్టీని బలోపేతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ క్లాసులలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి వెంకటయ్య, మహబూబ్ పాషా, ఆది, నాయకులు వేణుగోపాల్, దేవేందర్, వెంకటేష్, రాజేందర్ గౌడ్, రాము, భగత్, ఎం వెంకటయ్య, భాస్కర్, కాజా, మహేష్, మల్లేష్, శేఖర్, కవిత, చిట్టెమ్మ, రాణి, కమలాకర్, రాజు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# వాషింగ్టన్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

• రాణి రుద్రమగా కామసాని అనీలా ప్రత్యేక ఆకర్షణ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 15 నగర నిజం :వాషింగ్టన్ లో తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. విభిన్న సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రాంగణం కళల కాంతులతో మెరిసిపోయింది. ఈ వేడుకలు స్థానిక ప్రవాస తెలంగాణ వాసుల్లో దేశభక్తిని, తెలంగాణ పట్ల అభిమానాన్ని చాటారు.వేడుకల్లో ముఖ్యాకర్షణగా నిలిచింది కలర్ ఫుల్ క్రియేషన్స్ అధినేత్రి కామసాని అనీలా ప్రదర్శించిన రాణీ రుద్రమ వేషధారణ. నేతన్న కళాకారులకు అండగా రూపొందించిన ప్రత్యేక డిజైన్లతో చేసిన ఫ్యాషన్ వాక్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ "రాయలసీమ బిడ్డ అయిన అనీలా తెలంగాణ కోడలిగా మా సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పడేలా రుద్రమదేవి వేషధారణలో చేసిన ప్రదర్శన అత్యంత ప్రశంసనీయం," అని కొనియాడారు. అలాగే సుప్రియ బండి మరియు అనీలా కామసానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో ఎంఎల్సీ ఎల్. రమణ, వాషింగ్టన్ తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేష్ బృందాల, ఇతర అసోసియేషన్ సభ్యులు, ప్రవాస భారతీయులు పెద్దఎత్తున పాల్గొన్నారు.తెలంగాణ అభివృద్ధి, సంస్కృతి, స్వాభిమానాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పేలా ఈ వేడుకలు ప్రదర్శించిన తీరు అందరి ప్రశంసలు అందుకుంది.

# జవహర్‌నగర్‌లో ఘనంగా మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

• ఓయు జెఏసి చైర్మన్ గడ్డం శ్రీనివాస్



జవహర్ నగర్ జూన్ 15 ( నగర నిజం. న్యూస్): పేదల పెన్నిధి పేదల మనిషి, ఆపదలో మేమున్నామంటూ ఆపన్న హస్తాన్ని అందించే, గొప్ప మనిషి తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అని ఓయూ జెఏసి చైర్మన్ డాక్టర్ గడ్డం శ్రీనివాస్ తెలిపారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్ లో ఆదివారం తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓయూ చేసి చైర్మన్ డాక్టర్ గడ్డం శ్రీనివాస్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వందనం సమర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పేదల మనిషి ఆపన్న హస్తము అందించే అభినవ రాముడు మన మల్లు భట్టి విక్రమార్క అని కొనియాడారు. ఆయన జన్మదిన వేడుకలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్వహించడం ఆనందంగా ఉందని ఈ వేడుకలకు కాంగ్రెస్ శ్రేణులు అందరూ హాజరు కావడం ముదాబావమని అన్నారు. ఈ కార్యక్రమానికి జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, ఓబీసీ సెల్ అధ్యక్షుడు పసుపులేటి వీర భాస్కర్, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ మొగిలిపాక వెంకటేష్, భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి నాయకులు మహంకాళి బిక్షపతి, సుంకరి శ్రీనివాస్, జయశంకర్, శ్రీనివాస్ చారి, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఉద్యమ చరిత్రను పాఠాంశం తొలగింపు బాధాకరం

• బీఆర్ఎస్ నాయకులు టిఆర్ఎస్వీ వడ్ల కాళిదాస్ చారి



మొయినాబాద్ మున్సిపాలిటీ జూన్ 15 నగరనిజం ..ఉస్మానియా యూనివర్సిటీ పదో తరగతి పుస్తకాల్లో పాఠ్యాంశంగా ఉన్న తెలంగాణ ఉద్యమ చరిత్రను తీసివేయడం బాధాకరం టిఆర్ఎస్ నాయకుడు బిఆర్ఎస్వీ వడ్ల కాళిదాస్ చారి అన్నారు కొన్ని దశాబ్దాలు కాలం ,తెలంగాణ ప్రజలుకు ఉద్యోగాలు సాగునీరు అనేక రంగాల్లో జరిగిన, అవమానాలకు అనుచివేతకు, గుర్తై ఎన్నో ఉద్యమాలు చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం చరిత్రను తెలియజేయడం మన బాధ్యత అని అభిప్రాయపడ్డారూ ఎంతోమంది విద్యార్థులు వారి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా తెలంగాణ రాతలు బాగుపడతాయని , ప్రాణాలు త్యాగాలు చేశారని అన్నారు అలాంటి ఒక గొప్ప చరిత్రను పూడ్చి వేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం నడుచుకుంటుందని మండిపడ్డారు రాష్ట్ర చరిత్రలో ఏనాడు ఎక్కడా ఉద్యమాల్లో తాను లేనిది రేవంత్ రెడ్డి కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాడని ఎవరు ఎన్ని రకాలుగా వక్రీకరించినా, కాంగ్రెస్ పార్టీ ఎప్పటి తెలంగాణ ద్రోహిగానే మిగులుతుందని స్పష్టం చేశారు తెలంగాణ రాష్ట్రం ఎన్నటికీ మర్చిపోదని అన్నారు పాఠంశం తోలగింపు నిర్ణయాన్ని తక్షణమే ఉపసరించుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షాన పెదెత్తున ఉద్యమించి పాఠంశాన్ని తిరిగి చేర్చేలా పోరాడుతామని అన్నారు.

# నగరనిజం కథనానికి అధికారుల స్పందన

• కల్వర్టుకు అడ్డుగా ఉన్న మెయిన్ వాళ్ ను తొలగించిన అధికారులు









నగరనిజం

వరద నీటికి అడ్డుగా మిషన్ భగీరథ మెయిన్ వాల్

మహేశ్వరం జూన్ 11 (నగరనిజం). :వరదనీటికి అడ్డుగా మారిన మిషన్ భగీరథ మెయిన్ వాల్ తో కాలనీ వాసులు ఆందోళనకు గురవుతున్నారు. కందుకూరు మండల పరిధిలోని పులిమామిడి ఎస్సీ కాలనీలో గత కొన్ని నెలలుగా అంగన్వాడీ కేంద్రం పక్కనే ఉన్నటువంటి కల్వర్టు వద్దా మిషన్ భగీరథ గేట్ వాల్ పక్కకు ఒరిగి వరద నీరు వెళ్లకుండా అడ్డుగా మారింది. భారీగా వర్షాలు కురుస్తున్న తరుణంలో వరద నీళ్లు వెళ్లకుండా అడ్డుగా మారి ఇళ్లలోకి నీరు వచ్చే ప్రమాదం పొంచి ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ అధికారులు స్పందించి కల్వర్టుకు అడ్డుగా మారిన మిషన్ భగీరథ మెయిన్ వాళ్ ను తొలగించాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

13 Jun 2025 - Page 1
www.nagaranijam.com




మహేశ్వరం,జూన్ 14, (నగరనిజం) : నగరనిజం పత్రికలో ఇటీవల ప్రచురితమైన "కల్వర్టుకు అడ్డుగా మిషన్ భగీరథ మెయిన్ వాల్" అనే శీర్షికతో వెలువడిన కథనాన్ని అధికారులు గమనించి తక్షణమే స్పందించారు.కందుకూరు మండల పరిధిలోని పులిమామిడి గ్రామంలో మిషన్ భగీరథ ప్రధాన పైప్ లైన్ పైన ఉన్న మెయిన్ వాల్ పక్కకు వరిగి నేరుగా కల్వర్టుకు అడ్డుగా మారిందని కథనంలో ప్రస్తావించగా, ఇది వర్షాకాలంలో నీటి ప్రవాహానికి అడ్డుగా మారి ప్రమాదకర పరిస్థితులు తలెత్తే అవకాశముందని పులిమామిడి స్పెషల్ ఆఫీసర్ జగన్మోహన్ రెడ్డి కల్వర్టును పరిశీలించారు, వాస్తవంగా అది కల్వర్టుకు అడ్డంగా ఉన్న విషయాన్ని నిర్ధారించారు. అనంతరం తన సిబ్బందితో జెసిబి సాయంతో కల్వర్టుకు అడ్డుగా ఉన్న మెయిన్ వాళ్ ను పక్కకు తొలగించి నీరు సక్రమంగా వెళ్లేలా సరి చేశారు. ప్రజల భద్రత కోసం స్పందించిన అధికారులను స్థానికులు అభినందించగా సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన నగరనిజం పత్రికకు స్థానికులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# జికేఆర్ ఫౌండేషన్ చైర్మన్ జన్మదినం సందర్భంగా కబడ్డీ పోటీలు నివారణ

- గెలుపొందిన విజేతలకు నగదుతో పాటు ట్రోఫీలు అందజేత
- గ్రామీణ యువకులలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు కబడ్డీ పోటీలు
- అభిమానులు,యువకులు,క్రీడాకారుల సమక్షంలో ఘనంగా కోన రాజశేఖర్ జన్మదిన వేడుకలు





జూన్ 15,(నగరనిజం ప్రతినిధి)జికేఆర్ ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ యువ నాయకుడు కోన రాజశేఖర్ జన్మదినం సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం చిన్నరాజమూర్ గ్రామంలో ఓపెన్ టు ఆల్ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది.కబడ్డీ టోర్నమెంట్ లో 16 జట్లు పాల్గొన్నాయి.వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీకి చెందిన మూలమల్ల గ్రామానికి చెందిన జట్టు మొదటి బహుమతి గెలుపొందగా,చిన్నరాజమూర్ గ్రామానికి చెందిన కబడ్డీ టీం రెండో బహుమతి గెలుపొందింది.మూడవ బహుమతి నారాయణ పేట్ జిల్లా మరికల్ చెందిన కబడ్డీ టీం గెలుపొందగా,మహబూబ్ నగర్ కబడ్డీ జట్టు నాల్గవ బహుమతి గెలుపొందింది.కబడ్డీలో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి 30వేలు,రెండవ బహుమతి 20వేలు,మూడవ బహుమతి 10వేలు,నాల్గవ బహుమతి 5వేల రూపాయలతో పాటు ట్రోఫిని కోన రాజశేఖర్ చేతులు మీదిగా అందుకున్నారు.ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ఉన్న క్రీడాకారులను వెలికి తీయాలని ఉద్దేశంతో కబడ్డీ పోటీలను నిర్వహించడం జరిగిందని అన్నారు.యువకులు రాష్ట్రస్థాయిలో,జాతీయస్థాయిలో ప్రతిభ కనబరచాలని అన్నారు.యువకులు క్రీడలతో పాటు,చదువులలో రాణించేందుకు అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు.వివిధ జిల్లాల నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారుల,యువకుల,రాజకీయ నాయకుల,గ్రామ ప్రజల సమక్షంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.

# రైతు భరోసా పథకానికి అర్హులైన రైతులు వెంటనే ధరఖాస్తు చేయాలి

• మొయినాబాద్ మండల వ్యవసాయ అధికారి పిఅనురాధ



మోయినాబాద్ మున్సిపాలిటీ జూన్ 15 (నగర నిజం) మండలంలోని అన్ని గ్రామాల అర్హులైన రైతులు రైతు భరోసా పథకానికి ఈ నెల జూన్ 18వ తేదీ లోపు ధరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి. అనురాధ సూచించారు. ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతుకు ప్రతి ఏడాది రూ. 12,000 రూపాయలు ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తుంది. జూన్ 5, 2025 వరకు కొత్తగా పట్టా పాస్‌బుక్కులు పొందిన రైతులు ధరఖాస్తు చేసుకోవాలి ఇప్పటికే గతంలో రైతు భరోసా నిధులు పొందిన రైతులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని వానాకాలం సాగు ప్రారంభం కావడంతో రైతులకు ప్రోత్సాహం కల్పించేందుకు ఈ పథకం అమలు చేయబడుతోంది. రైతులు తమ ల్యాండ్ పాస్‌బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలతో ధరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.ధరఖాస్తు ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లో జరుగుతుందని రైతులు తమ గ్రామానికి సమీపంలోని రైతు వేదికలలో ధరఖాస్తు చేసుకోవాలని.అవసరమైన సమాచారం కోసం వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించగలరని మోయినాబాద్ క్లస్టర్: ఎన్. సునీల్ కుమార్, ఫోన్: 6305910249,కేతిరెడ్డిపల్లి క్లస్టర్: ఎ. కుమార్, ఫోన్: 6305910250, పథకం లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని, అర్హులైన ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి. అనురాధ తెలిపారు.

# బకాయిలు చెల్లించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడండి

• ప్రభుత్వానికి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి



హైద్రాబాద్ జూన్ 15(నగరనిజం న్యూస్)ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు వీరన్న శేఖర్ రావు మాట్లాడారు. గిరిజన,దళిత మైనారిటీ వర్గాలకు చెందిన పేద విద్యార్థులకు విద్యను అందించే లక్ష్యంతో మూడు దశాబ్దాల క్రితం ఈ పథకం ప్రారంభమైందని చెప్పారు. ఇలాంటి పాఠశాలలో విద్యను అభ్యసించిన అనేకమంది విద్యార్థులు ప్రస్తుతం ఐపిఎస్ ఐఆర్ఎస్ వంటి ఉన్నత స్థాయిలలో ఉన్నారని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 180 పాఠశాలలు ఉండగా 26 వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని చెప్పారు. ఇలా విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వమే ఆయా పాఠశాలకు మూడు నెలలకు ఒకసారి నిధులు మంజూరు చేస్తుందని అన్నారు. కాగా రెండేళ్లుగా నిధులు మంజూరు కాకపోవడంతో ఆయా పాఠశాలల పరిస్థితి దయనీయంగా మారిందని అన్నారు. ప్రభుత్వం నుంచి సుమారు 150 కోట్ల మేర నిధులు విడుదల కావాల్సి ఉందని చెప్పారు. పాఠశాలల నిర్వహణ ఇతర ఖర్చులు భరించలేక ఆర్థిక కష్టాలతో పాఠశాలల నిర్వాహకులు నరకయాతన అనుభవిస్తున్నారని చెప్పారు. రెండేళ్లుగా బకాయిలు చెల్లించాలంటూ మొరపెట్టుకుంటున్న ప్రయోజనం లేకుండా పోయిందని వాపోయారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో నిధులు విడుదల చేసి తమను ఆదుకోవడంతోపాటు పేద విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని విన్నవించారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో విద్యాబోధన కుంటుపడే ప్రమాదం ఉందని విచారం వ్యక్తం చేశారు. మానతా దృక్పథంతో సమస్యను పరిష్కరించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో లింగారెడ్డి, రాజు రెడ్డి దేవేందర్ రెడ్డి లక్ష్మారెడ్డి అభిలాష్ ఆశి రెడ్డి నరేష్ రెడ్డి డాక్టర్ బాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబం అభివృద్ధికి తండ్రి పాత్ర ఎంతో ముఖ్యం

• ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేబి శ్రీధర్



హైదరాబాద్ జూన్ 15 (నగరనిజం న్యూస్ ) ఫాదర్స్ డే సందర్భంగా ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ సమీపంలోని రామలింగేశ్వర దివ్యాంగుల కాలనీలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు కేబి శ్రీధర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రతి కుటుంబంలో తండ్రి పాత్ర అతి ముఖ్యమని తల్లి తర్వాత తండ్రికే ప్రాధాన్యత అని ఆ తండ్రి సహకారంతోనే పిల్లలు విద్యాబుద్ధులను నేర్చుకొని సమాజంలో ఉన్నత స్థానంలోకి వెళ్లి కుటుంబం సుఖ శాంతులతో ఉండి సమాజ అభివృద్ధికి కూడా దోహద పడతారని తెలిపారు ఈ సందర్భంగా జాతీయ కార్యవర్గ సభ్యులు కె. బి శ్రీధర్ గారిని ఘనంగా సత్కరించారు ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షురాలు ఉదయలక్ష్మి గారి చేతుల మీదుగా సమాజంలో తండ్రి పాత్ర పోషిస్తూ సమాజానికి సేవ చేస్తున్న కార్యవర్గ సభ్యులకు ఘనంగా సత్కరించారు

# రజకులకు పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బకాయిలు చెల్లించాలి

• జూన్ 17న ఛలో ఇందిరాపార్క్ ధర్నాని జయప్రదం చేయండి



మేడిపల్లి,జూన్15(నగరనిజం): రజకులకు ఉచిత విద్యుత్ పథకాన్నిగత ప్రభుత్వం అమలు చేస్తే, నేడు కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ఉన్న ప్రభుత్వం,గత పదిహేను నెలలుగా విద్యుత్ బకాయిలు చెల్లించడంలేదని, అందుకే ఈ నెల 17 న నగరంలోని ఇందిరా పార్కు వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని,రజక వృత్తి దారుల సంఘం నాయకులు తెలిపారు. ఈ మేరకు ఆదివారంనాడు మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం చెంగిచెర్ల లో ధర్నాకు సంబంధించిన కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా రజక వృత్తి దారుల సంఘం మేడ్చల్ జిల్లా గౌరవ అధ్యక్షులుఅంబే చక్రపాణి మాట్లాడుతూ.... కులవృత్తులను అర్థికంగా అందుకునేందుకుగాను గత ప్రభుత్వం రజక వృత్తి దారులకు ఉచిత విద్యుత్ అందించారని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గత పదిహేను నెలల నుండి విద్యుత్ చార్జీలు చెల్లించడం లేదని దాంతో విద్యుత్ అధికారులు వృత్తి దారులపై వత్తిడి తెస్తున్నారని కొన్ని చోట్ల బెదిరింపులకు పాల్పడుతున్నారని వాపోయారు. రజకుల సమస్యలపై ఈ నెల 17 న ఇందిరా పార్క్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని ఆ ధర్నాకు రజకులు అధిక సంఖ్యలో పాల్గొని తమ నిరసన వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చెంగిచెర్ల అధ్యక్షుడుఅంబేశ్రీనివాస్,చెంగిచెర్ల కార్యదర్శిఅంబే కృష్ణ,ఎ నరసింహ,యాదయ్య, మల్లేష్, చందర్, రమేష్, నవీన్ కుమార్, కోశాధికారి మహేష్,రాజు, రమేష్, లక్ష్మి ,పద్మ,స్నేహ,నాగరాణి, గోకుల్, కవిత,నాగమణి,పల్లవి, ప్రేమలత,తదితరులు పాల్గొన్నారు.

# నృసింహుని ప్రసాద వితరణకు దాతగా మారిన ఈఓ వెంకట్రావు

• ప్రతి నెలనెలా తన జీతం నుండి లక్ష రూపాయల విరాళం

• సర్వీస్ లో ఉన్నంత వరకు కొనసాగిస్తానన్న ఈఓ వెంకట్రావు

• ఉచిత ప్రసాద వితరణకు తొలి దాత ఆయనే



యాదగిరిగుట్ట, జూన్ 15 (నగరనిజం న్యూస్ : శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం లో భక్తులందరికీ వారంలో ఆరు రోజులు పులిహోర ప్రసాదం, శనివారం లడ్డూ ప్రసాదం పంపిణీ కార్యక్రమానికి నిన్న శ్రీకారం చుట్టిన దేవస్థానం ఈవో వెంకట్రావు ఆదివారం దాతగా మారిపోయారు. ప్రతి నెలా తన జీతం నుండి లక్ష రూపాయలు ఈ ప్రసాద వితరణకు ఇవ్వనున్నట్లు ప్రకటించి ఈ కార్యక్రమ తొలి దాతగా దేవస్థానం చరిత్రలో నిలిచిపోయారు. దేవాదాయ శాఖ నుండి బదిలీ అయిన మొదటి నెల వేతనం నుండి లక్ష రూపాయలను శ్రీ స్వామి వారికి సమర్పించారు. అదేవిధంగా ప్రస్తుతం అమెరికాలో ఉన్న ఈఓ కుమారుడు దేవజు కుమార్, కుమార్తె మోనిషా కూడా లక్ష రూపాయల చొప్పున కుటుంబ సభ్యుల మొత్తం మూడు లక్షల రూపాయలను విరాళంగా అనువంశిక ధర్మకర్త బి నరసింహ మూర్తి, ఉప కార్యనిర్వహణాధికారి భాస్కర్ కు అందజేశారు. ఈ మొత్తాన్ని వచ్చే పంద్రాగస్టు నుండి భక్తుల ప్రసాద వితరణకు వినియోగించాలని ఆయన కోరారు.

• సర్వీసు లో ఉన్నంత కాలం...

తాను సర్వీసు లో ఉన్నంత వరకు ప్రతి నెలనెలా వేతనం నుండి లక్ష రూపాయల చొప్పున ప్రసాద వితరణకు విరాళంగా ఇవ్వనున్నట్లు ఈ సందర్భంగా ఈఓ వెంకట్రావు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు. ఒక ఉద్యోగిగా పనిచేస్తూ తన నెలసరి వేతనం నుండి భారీ మొత్తాన్ని విరాళంగా ప్రకటించి దాతగా చరిత్ర సృష్టించిన ఈఓ వెంకట్రావు నిర్ణయం పై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

# మధురానగర్‌లో అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ

• రోడ్లపై ప్రవహిస్తున్న డ్రైనేజీ నీటితో కాలనీవాసుల అవస్థలు

• అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు.....అనుమతులు లేకుండా హెూటళ్లు, లాడ్జిలు

• హెూటల్స్, లాడ్జిల నుండి వెలువడుతున్న వ్యర్థాలతో నిండిపోతున్న డ్రైనేజీలు







రాజేంద్రనగర్, జూన్ 15(నగరనిజం ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మధురానగర్ లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. పట్టించుకునే నాధుడు లేక డ్రైనేజీ నీరు రోడ్లను ముంచెత్తుతోంది. దీంతో కంపు కొడుతున్న రోడ్లపై నడిచేందుకు జనం అవస్థలు పడుతున్నారు. ముక్కుపుటాలాదిరే దుర్గంధం కారణంగా దోమల తో కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. శంషాబాద్ మున్సిపాలిటీ పాలకవర్గం పదవీకాలం ముగిసి దాదాపు 6 నెలలు కావస్తోంది. దీంతో కౌన్సిలర్లంతా మాజీలు కావడంతో ఏ కాలనీలో చూసినా సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ప్రధానంగా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మధురానగర్ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుతో శంషాబాద్ లోని మధురానగర్, ఆర్ బి నగర్ సహా పరిసర గ్రామాలన్నీ వలసవాసులతో నిండిపోయాయి. ఈ నేపథ్యంలో అద్దె కొంపలకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. దీంతో శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీలో ఇబ్బడి ముబ్బడిగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఒకటి, రెండు అంతస్తులకే అనుమతులు లేవంటే ఏకంగా ఆకాశమే హద్దు అన్నట్లుగా 6, 7 అంతస్తులతో అక్రమ నిర్మాణాలు సాగిస్తున్నారు. దీంతో మధురానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన డ్రైనేజీ వ్యవస్థ భారీ భవనాలకు ఏమాత్రం సరిపోవడం లేదు. దీనికి తోడు మధురానగర్ కాలనీలో పెద్ద ఎత్తున హెూటల్లు, లాడ్జీలతో పాటు రెసిడెన్షియల్ హాస్టళ్లు కుప్పలు తెప్పలుగా వెలుస్తున్నాయి. దీంతో అనుమతులు లేని బహుళ అంతస్తు భవనాలకు తోడు లాడ్జిలు,హెూటల్స్, రెసిడెన్షియల్ హాస్టళ్ల నుండి విలువడుతున్న డ్రైనేజీ వ్యర్థాలతో డ్రైనేజీ పైప్ లైన్లు నిండిపోతున్నాయి. ఫలితం ఏ వీధిలో చూసినా సరే డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. డ్రైనేజీ నీరంతా రోడ్లను ముంచేస్తుండడంతో కాలనీవాసులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోడ్లపై డ్రైనేజీ నీరు ప్రవహిస్తుండడంతో ముక్కు పుటాలు అదిరే దుర్గంధంతో కాలనీలో దోమలు తిష్ట వేస్తున్నాయి. దీంతో ఒకవైపు దుర్గంధం.... మరోవైపు దోమల బాధతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజా ప్రతినిధుల పదవీకాలం ముగియడంతో తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియక కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు పట్టించుకోవాల్సిన అధికార యంత్రాంగం ప్రేక్షక పాత్ర వహిస్తుండడం పట్ల మధురానగర్ కాలనీవాసులు మండిపడుతున్నారు. అసలే వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో మధురానగర్ కాలనీలో పారిశుధ్యం సమస్య కాలనీ వాసులను వేధిస్తోంది. అధికారులు తక్షణమే స్పందించి మధురానగర్ కాలనీలో డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# ఉప ముఖ్యమంత్రి బట్టికి జన్మదిన శుభాకాంక్షలు



బంజారా హిల్స్ జూన్ 15.తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ మీడియా చైర్మన్ సంజయ్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాభవన్ లో భట్టిని ఖైరతాబాద్ సీనియర్ నాయకులు చందు, సినీ ప్రొడ్యూసర్ మణికంఠ రవరాజు లు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటంతో కూడిన పెన్నును బహుమతిగా అందజేశారు. ఉప ముఖ్యమంత్రి బట్టికి జన్మదిన శుభాకాంక్షలుహైదరబాద్ జూన్ 15.తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ మీడియా చైర్మన్ సంజయ్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాభవన్ లో భట్టిని ఖైరతాబాద్ సీనియర్ నాయకులు చందు, సినీ ప్రొడ్యూసర్ మణికంఠ రవరాజు లు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటంతో కూడిన పెన్నును బహుమతిగా అందజేశారు.

# ఘనంగా తెలంగాణ మలిదశ ఉద్యమ నేత మంచర్ల చిరంజీవి జన్మదిన వేడుకలు

• చిరంజీవి అలియాస్ చిన్నా కు అభినందనలు తెలిపిన హెూంమంత్రి సబితా ఇంద్రారెడ్డి, శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, కార్తీక్ రెడ్డి

• చిరంజీవి చేత కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపిన రాజేంద్రనగర్ నియోజకవర్గం గులాబీ నేతలు









రాజేంద్రనగర్, జూన్ 15(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం కు చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు, తెలంగాణ మలిదశ ఉద్యమ నేత మంచర్ల చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని మైలార్ దేవ్ పల్లి లో చిరంజీవి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పలువురు గులాబీ పార్టీ నాయకులు ఆయన చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సిద్ధాంతి గ్రామానికి చెందిన మంచర్ల చిరంజీవి అలియాస్ చిన్న తెలంగాణ మలిదశ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారు. శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ కు ప్రధాన అనుచరుడిగా చిరంజీవి పేరుగాంచారు. రాష్ట్ర ఆవిర్భావం అనంతరం స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలుగుదేశం పార్టీకి గుడ్ బై చెప్పి గులాబీ గూటికి చేరుకోవడంతో చిరంజీవి ఆయన వెన్నంటి ఉన్నారు. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటికీ మంచర్ల చిరంజీవి కారు దిగకుండా గులాబీ పార్టీలోనే కొనసాగుతూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో మాజీ హెూం మంత్రి సబితా ఇంద్రారెడ్డి కుమారుడైన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి రాజేంద్రనగర్ నియోజకవర్గంపై దృష్టి సారించడంతో చిరంజీవి అలియాస్ చిన్న ఇప్పుడు కార్తీక్ రెడ్డి వెంట నడుస్తున్నారు. ఈ నేపథ్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు గులాబీ పార్టీ నేతలు మంచర్ల చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేయించి, శాలువా కప్పి అభినందనలు తెలిపారు. అదేవిధంగా శంషాబాద్ మండల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు, శంషాబాద్ గులాబీ పార్టీ సీనియర్ నాయకులు మంచర్ల శ్రీనివాస్, చిన్న గండు రాజేందర్, ఆర్కె రమేష్, వెంకట్ రెడ్డి, వీరమల్లు హనుమంతు ముదిరాజ్, పోతుగంటి జగ్గయ్య, చిన్న గండు భాస్కర్ తదితర నాయకులు

• చిరంజీవికి రాజకీయ ప్రముఖుల అభినందనలు

జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, మాజీ హెూంమంత్రి సబితా ఇంద్రారెడ్డి, గులాబీ పార్టీ యువ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి తదితర రాజకీయ ప్రముఖులు తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు మంచర్ల చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేవుడి ఆశీస్సులతో చిరంజీవి నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. మరోవైపు తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి అభినందించిన రాజకీయ ప్రముఖులతో పాటు అభిమానులు, పార్టీ నేతలు కార్యకర్తలు అందరికీ మంచర్ల చిరంజీవి అలియాస్ చిన్న కృతజ్ఞతలు చెప్పారు.

# కాంగ్రెస్ తోనే సామాజిక న్యాయం

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



ఇబ్రహీంపట్నం, జూన్ 15 ( నగరనిజం ) : కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. ఆదివారం అబ్దుల్లాపూర్మెట్ మండలం, తుర్కయంజాల్, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీలకు చెందిన 74 మంది లబ్ధిదారులకు రూ.32 లక్షల 16 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను తొర్రూరు క్యాంపు కార్యాలయంలో బాధితులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమ న్యాయం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు పోతున్నామని చెప్పారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు న్యాయం చేకూరుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కరచారి, మాజీ జెడ్పీటీసీ బింగి దాసు గౌడ్, తుర్కయంజాల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల రాజశేఖర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించండి

- సీపీఐ(ఎం) పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీరామ్ నాయక్
- యాచారంలో ముగిసిన సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణా తరగతులు



ఇబ్రహీంపట్నం, జూన్ 15 ( నగరనిజం ) : గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీరామ్ నాయక్ అన్నారు. గ్రామాలలో స్థానిక సమస్యలతో ప్రజలంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. అధికారులు, ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలేయడం బాధాకరమన్నారు. గ్రామాల్లో అనేక సమస్యలు పేరుకుపోయి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాచారం మండల పరిధిలోని తమ్మలోనిగూడ గేట్ సమీపంలోని సత్యనారాయణ గార్డెన్లో గత రెండు రోజులపాటు నిర్వహించిన సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణా తరగతులు ఆదివారం విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా పార్టీ నిర్మాణం – ప్రజా సంఘాలు క్లాస్ ను రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీరామ్ నాయక్ బోధించారు. రెండవ రోజు క్లాస్ కి ప్రిన్సిపాల్ గా సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు పెండ్యాల బ్రహ్మయ్య వ్యవహరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పార్టీ బలోపేతానికి ప్రతి గ్రామంలో పార్టీని విస్తరించడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. స్థానిక సమస్యలపై దృష్టి పెట్టి ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేంతవరకు పోరాటాలు కొనసాగాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ(ఎం) జెండా ఎగరాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆల్లంపల్లి నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు పి.అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పి బ్రహ్మయ్య, అల్లంపల్లి జంగయ్య, చందునాయక్, మండల కమిటీ, దంతుక పెద్దయ్య, ఎంఎె వినోద్ కుమార్, తావునాయక్, కావలి జగన్, లాజర్, విప్లవ కుమార్, బాలరాజ్, పద్మ, మౌనిక, వివిధ గ్రామాల శాఖ కార్యదర్శిలు, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# ముదిగొండలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,





ఖమ్మం: జూన్ 15,( నగర నిజం బ్యూరో ):ఖమ్మం జిల్లా ముదిగొండ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ప్రారంభించారు..ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు బుల్లేట్ బాబు కందిమళ్ల వీరబాబు ఉసికల రమేష్,ఐయినాల నరసింహారావు,మల్లేల అజయ్, మీగడ నాగేశ్వరరావు,మీరా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి మండల కేంద్రములో జెర్రిపోతుల అంజనీ అధ్వర్యంలో ఘనంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు




ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ ఆధ్వర్యంలో తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు..కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వృద్ధులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేశారు.ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య,పాలేరు నియోజకవర్గం సేవాదాళ్ అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు,ఖమ్మం జిల్లా బీసీ సెల్ లో అధ్యక్షుడు బోయిన వేణు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెర్రీపోతుల సత్యనారాయణ,దోసపాటి శేఖర్,మాజీ జెడ్పిటిసి మీసా ముత్తయ్య, నేలకొండపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కనమర్లపూడి రమేష్,మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దండా సత్యనారాయణ రెడ్డిమల్ల బాబు రెడ్డి నేలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు గుడిబోయిన వెంకటేశ్వర్లు మాజీ ఎంపీటీసీ సూరేపల్లి రామారావు,కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాధాకృష్ణ,కొత్తపల్లిసుబ్బయ్య,గుణగంటి కోటేశ్వరరావు కడియాల నరేష్ కుక్కల ఆదం మామిడి కృష్ణ కొండా ఉపేందర్ కైలాస వెంకటేశ్వర్లు మదర్,యాకుబు, సొందు,కైలాసపు గోపి,రాయపూడి రోహిత్,నాగబ్రహ్మం,బోయిన ఉదయ్ కిరణ్,బోయిన గణేష్,బోయిన బ్రహ్మం తీగ దస్తగిరి,కాసాని మహేష్ రెడ్డి మల్ల కార్తీక్ రెడ్డి పెద్దపాక ముత్తయ్య మీరా,బాల బోయిన గోపి,కట్టెల వంశీ,కైలాసపు రేను,అప్పన్న కార్తీక్,వెంకటేశ్వరరావు,పాషా లాలు,సైదా తుమ్మ యశ్వంత్ చరణ్ మేట్టేల శ్రీను మేకల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# కూసుమంచిలో ఏరువాక కార్యక్రమం అనంతరం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కామెంట్స్







ఖమ్మం: జూన్ 15, ( నగర నిజం బ్యూరో ):అమితంగా ప్రేమించే పాలేరు నియోజకవర్గ రైతన్నలు ఏర్పాటు చేసుకున్న ఏరువాక కార్యక్రమంలో పాలుపంచుకున్నందుకు సంతోషంగా ఉంది...రాష్ట్ర వ్యాప్తంగా ఆరుగాలం కష్టపడి దేశ ప్రజలను ఆహార భద్రత కల్పించే రైతులకు ఏరువాక శుభాకాంక్షలు..ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్న తరువాత అన్ని సంక్షేమ కార్యక్రమాలు తో పాటు రైతు ను రాజు చేయాలనే ఉద్దేశ్యం తో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయిన ఈనాడు ప్రభుత్వం రైతులకు ప్రోత్సాహం ఇస్తుందిరైతులకు ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు ప్రభుత్వం చిత్త శుద్ధి తో పని చేస్తోందినాణ్యమైన విత్తనాలు, ఎరువులు ఇబ్బంది లేకుండా సప్లై చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది.ఆనాటి ప్రభుత్వ పెద్దలు వారి స్వార్థం కోసం ప్రాజెక్టులు మొదలు పెట్టి వదిలేస్తే వాటిని పూర్తి చేస్తూ సాగు నీటిని అందిస్తాం.. అభగవంతుని దయతో ఈ సంవత్సరం పదిహేను రోజుల ముందు నైరుతి రుతుపవనాలు పలకరించాయివ్యవసాయ సీజన్ కూడా మొదలయింది.వ్యవసాయానికి యోగ్యమైన ప్రతి ఎకరానికి పెట్టుబడి కోసం రేపటి నుంచి 12 వేలు ఇస్తాం..రాష్ట్ర ప్రజల తరపున ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలుపుతున్నాం.ఆనాటి ప్రభుత్వం 10 సంవత్సరాల్లో రైతులకు 17 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేస్తే 18 నెలల్లో నే 21 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసాం.రైతు భరోసా ఇప్పటికే రెండు సార్లు ఇచ్చాము రేపటి నుంచి మూడోసారి ఇస్తాం.వరేస్తే ఉరి అని ఆనాటి ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడితే రైతు పక్షపాత ప్రభుత్వం గా ఈనాటి ఇందిరమ్మ ప్రభుత్వం ఉంది.. కాళేశ్వరం కూలిపోయిన తరువాత కూడా దేశంలో ధాన్యం పండించిన రాష్ట్రంలో మనం మొదటి స్థానంలో ఉన్నాం.ఉచిత కరెంటు, రైతు భరోసా ,నాణ్యమైన విత్తనాలు లాంటి కార్యక్రమాలు ప్రణాళిక బద్ధంగా చేస్తున్నాం.ప్రతి నీటిబొట్టును ఒడిసి పట్టుకుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేస్తుంది.రాష్ట్రంలో రైతులు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుడు ఆశీర్వదించాలని అన్నారు.

# ఘనంగా 99-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం





మహేశ్వరం జూన్ 15 (నగరనిజం) :మహేశ్వరం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 1999-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థులు (25 ఇయర్స్ సిల్వర్ జూబ్లీ) మళ్లీ ఒక్కచోట చేరి తమ పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ, పాఠశాల అభివృద్ధికి ముందుకొచ్చారు. ఈ సందర్భంగా వారు చదువుకున్న పాఠశాల ప్రాంగణంలో మరమ్మత్తులు నిర్వహించి, గోడలకు కొత్తగా రంగులు పూసి, పాఠశాల గోడలకు రంగులు పూసి అందంగా తీర్చిదిద్దారు.పూర్వ విద్యార్థులందరూ కలిసి గతాన్ని గుర్తుచేసుకుంటూ, పాఠశాలలో ఉన్నత స్థాయిలో అభివృద్ధి సాధించాలని సంకల్పించారు. ఇది కేవలం ఒక సమావేశం మాత్రమే కాకుండా, పాఠశాల పట్ల వారి ప్రేమ, బాధ్యతను చూపించే పుణ్య కార్యంగా నిలిచింది.

**ఉపాధ్యాయుల సన్మానం:**

ఆనాటి తమ గురువులను ప్రత్యేకంగా ఆహ్వానించి, సభ మధ్యలో సన్మానించి ఘనంగా గౌరవించారు.

వీరిని చూసి ఉపాధ్యాయులు భావోద్వేగానికి లోనయ్యారు."మేము చెప్పిన విలువలు, మీరు ఇలా నిలబెట్టుకోవడం గర్వకారణం," అని పలువురు ఉపాధ్యాయులు అన్నారు.

# ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి కృషి

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- పెమ్మెల్యేను కలిసిన ముదిరాజ్ సంఘం నాయకులు



ఇబ్రహీంపట్నం, జూన్ 15 ( నగరనిజం ) : మంచాల మండలం ఆరుట్ల గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామంలో ముదిరాజ్ సంఘం భవనం అసంపూర్తిగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంఘం భవన నిర్మాణానికి రూ.10 లక్షల రూపాయలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమమే తమ ధ్యేయమని అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి,సంక్షేమమే లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వివరించారు. అన్ని వర్గాల ప్రజలు బాగుండాలనేదే తమ లక్ష్యమని అన్నారు. అన్ని కులాలకు న్యాయం చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం ముదిరాజ్ సంఘం నాయకులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆరుట్ల మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కావలి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, మార సురేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సికిందర్ రెడ్డి, ముదిరాజ్ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- మేడిపల్లి సహకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప



ఇబ్రహీంపట్నం, జూన్ 15 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం, జూన్ 15 ( నగరనిజం ) : యాచారం మండల రైతులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేడిపల్లి సహకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప అన్నారు. ఈ సందర్భంగా ఆమె ఆదివారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ... వాన కాలంకు సంబంధించిన రైతు భరోసా మార్గదర్శకాలు వెలువడ్డాయని 2025 తేదీ 5 నుండి ఆన్ లైన్ లో నమోదు చేస్తున్నారని తెలిపారు. రైతులందరు వాన కాలం పంటకు పంట పెట్టుబడి సహాయం కింద అందించే రైతు భరోసాకు అర్హులని అన్నారు. గతంలో రైతు భరోసాకు ధరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని కొత్తగా పట్టా పాసు పుస్తకాలు పొందిన రైతులు మాత్రమే రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తు ఫారాన్ని నింపి రైతు బ్యాంకు ఖాతా వివరాలను ఆధార్ కార్డు జిరాక్స్, పట్టా పాసు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ కలిపి మండల విస్తరణ అధికారికి అందించాలని అన్నారు. ఈ నెల 20 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. కావున రైతులందరు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నక్కర్త, మేడిపల్లి, మల్కిజ్ గూడ, నానక్నగర్ గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఆరుట్ల ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి కృషి

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- ఎమ్మెల్యేను కలిసిన ముదిరాజ్ సంఘం నాయకులు



ఇబ్రహీంపట్నం, జూన్ 15 ( నగరనిజం ) : మంచాల మండలం ఆరుట్ల గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని ఆదివారం తొర్రూరు క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామంలో ముదిరాజ్ సంఘం భవనం అసంపూర్తిగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంఘం భవన నిర్మాణానికి రూ.10 లక్షల రూపాయలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమమే తమ ధ్యేయమని అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి,సంక్షేమమే లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వివరించారు. అన్ని వర్గాల ప్రజలు బాగుండాలనేదే తమ లక్ష్యమని అన్నారు. అన్ని కులాలకు న్యాయం చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం ముదిరాజ్ సంఘం నాయకులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆరుట్ల మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కావాలి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, మార సురేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సికిందర్ రెడ్డి, ముదిరాజ్ సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ శంషాబాద్ అధ్యక్షుడిగా చిన్నగండు భాస్కర్

- నూతన కమిటీని ప్రకటించిన జాతీయ ఉపాధ్యక్షుడు మద్దిలేటి మాదిగ





రాజేంద్రనగర్, జూన్ 15(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ మున్సిపాలిటీకి ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా చిన్నగండు భాస్కర్ ను నియమిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు మద్దిలేటి మాదిగ ప్రకటించారు. ఈ మేరకు మద్దిలేటి మాదిగ ఆదివారం నాడు శంషాబాద్ మున్సిపాలిటీకి నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షుడిగా చిన్నగండు భాస్కర్ మాదిగ, ఉపాధ్యక్షుడిగా మంచర్ల ఉదయ్ మాదిగ ను నియమిస్తున్నట్లు మద్దిలేటి మాదిగ వెల్లడించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఈ నూతన కమిటీని నియమించినట్లు ఆయన తెలిపారు. తనపై ఎంతో నమ్మకం ఉంచి శంషాబాద్ మున్సిపాలిటీకి ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా నియమించినందుకు గాను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తో పాటు జాతీయ ఉపాధ్యక్షుడు మద్దిలేటి మాదిగకు చిన్నగండు భాస్కర్ కృతజ్ఞతలు చెప్పారు. తనకు అప్పగించిన బాధ్యతలతో శంషాబాద్ లో మాదిగల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు చిన్నగండు భాస్కర్ తో పాటు జాతీయ ఉపాధ్యక్షుడు మద్దిలేటి మాదిగ తదితర జిల్లా స్థాయి సీనియర్ నాయకులు అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ శంషాబాద్ మండలం ఇంచార్జ్ కొత్తూరు రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎం.రత్నం మాదిగ,ఆర్. ఎం. రమేష్ మాదిగ, ఎం రామచందర్ మాదిగ, ఆర్ఎస్ చిట్టిబాబు మాదిగ, శంషాబాద్ సీనియర్ నాయకులు పి మహేష్ మాదిగ, ఎం రఘు, ఎం.పోచయ్య, రాచమల్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# మామిడిపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ రహిమాన్ సహాబ్ ఆకస్మిక మృతి పట్ల శోక సంద్రంలో గ్రామ ప్రజలు



**అందోల్, జూన్15( నగర నిజం ) జూన్ 15 నగర నిజం ప్రతినిధి శ్రీను సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం మామిడిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ రహిమాన్ సహాబ్ మృతి పట్ల గ్రామ ప్రజలు కన్నీరు మున్నీరు అయ్యారు అందరితో కలుపు గోలుగా వుండే వ్యక్తిని కోల్పోవటం తో గ్రామ ప్రజలు ఆయన జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ప్రజలు అభిమానులు బంధుమిత్రులు మైనార్టీ పెద్దలు వివిధ గ్రామాల శ్రేయభిలాషులు భారీగా తరలివచ్చి అయన చేసిన సహాయాన్ని గుర్తు చేసుకొని కన్నీరు మున్నీరు అయ్యారు**

# స్మశాన వాటిక అభివృద్ధికి 30 వేల ఆర్థిక సాయం అందజేసిన బట్టు శ్రీనివాస్ ముదిరాజ్



మాల్ గ్రామం, జూన్ 15 (నగర నిజం):యాచారం మండలంలోని మాల్ గ్రామంలో శనివారం వైకుంఠధామంలో పిచ్చిమొక్కలను తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అక్కడున్న వడ్డెర సంఘానికి చెందిన పాత సమాధులు పూర్తిగా శిథిలావస్థకు చేరిన నేపథ్యంలో వాటిని పునఃనిర్మించుకునేందుకు ముందుకొచ్చిన వడ్డెర కులస్థులకు, సంఘ సభ్యులకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ తనవంతు బాధ్యతగా రూ.30,000/- నగదు సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “మానవ విలువలు, సాంస్కృతిక సంపదను కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ఉండాలి. సమాధుల పునరుద్ధరణ ఒక సమాజ చైతన్యానికి నిదర్శనం. నా సహాయం చిన్నదైనా, మంచి పని కోసం ఉపయోగపడుతుందన్న నమ్మకం ఉంది” అని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నోల పద్మజా జాంగిర్,, యాచారం మండలం విఎచ్‌పిఎస్ అధ్యక్షులు దేరంగుల ఈశ్వరయ్య, పల్లపు విజయ్, గొల్లపల్లి భాస్కర్ గౌడ్, దేరంగుల గండయ్య తదితరులు పాల్గొన్నారు. మాల్ గ్రామం, జూన్ 15 (నగర నిజం):యాచారం మండలంలోని మాల్ గ్రామంలో శనివారం వైకుంఠధామంలో పిచ్చిమొక్కలను తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అక్కడున్న వడ్డెర సంఘానికి చెందిన పాత సమాధులు పూర్తిగా శిథిలావస్థకు చేరిన నేపథ్యంలో వాటిని పునఃనిర్మించుకునేందుకు ముందుకొచ్చిన వడ్డెర కులస్థులకు, సంఘ సభ్యులకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ తనవంతు బాధ్యతగా రూ.30,000/- నగదు సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “మానవ విలువలు, సాంస్కృతిక సంపదను కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ఉండాలి. సమాధుల పునరుద్ధరణ ఒక సమాజ చైతన్యానికి నిదర్శనం. నా సహాయం చిన్నదైనా, మంచి పని కోసం ఉపయోగపడుతుందన్న నమ్మకం ఉంది” అని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నోల పద్మజా, యాచారం మండలం విఎచ్‌పిఎస్ అధ్యక్షులు దేరంగుల ఈశ్వరయ్య, పల్లపు విజయ్, గొల్లపల్లి భాస్కర్ గౌడ్, దేరంగుల గండయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు స్వచ్ఛత, అభివృద్ధికి చేయూత ఇచ్చిన బట్టు శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామస్థులు స్వచ్ఛత, అభివృద్ధికి చేయూత ఇచ్చిన బట్టు శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# విశేష స్పందన

## వీరశైవ లింగాయత్ వధూవరుల వివాహ పరిచయ వేదిక-2025





కర్మన్ ఘాట్, జూన్ 15, (నగర నిజం) : వీరశైవ లింగాయత్ వధూవరుల వివాహ పరిచయ వేదిక-2025 కార్యక్రమం ఆదివారం నాడు కర్మన్ ఘాట్ హనుమాన్ టెంపుల్ ఎదురుగా ఉన్న చంద్ర గార్డెన్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని అవుటి శంకర్ లింగం నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జహీరాబాద్ మాజీ ఎంపీ బి. పాటేల్, మహబూబ్నగర్ మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, పీసీసీ వైస్ ప్రెసిడెంట్ పటోళ్ల సంగమేశ్వర్, బీజేపీ వై.విన్న ఈశ్వరప్ప, ఆర్గనైజర్ ఏ. శంకర్ లింగం, మహబూబ్నగర్ వీరశైవ లింగాయత్ బలిజ సంఘం ప్రధాన కార్యదర్శి తదితరులు హాజరయ్యారు.ఇప్పటికే 2023లో మహబూబ్ నగర్ లో నిర్వహించిన పరిచయ వేదిక ద్వారా అనేక వధూవరుల వివాహాలు జరిగాయనే స్ఫూర్తితో హైదరాబాద్ లో ఈసారి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. కర్నూలు, వరంగల్, నిజామాబాద్ తదితర ప్రాంతాల నుండి వచ్చిన వధూవరులు పరిచయ వేదికలో పాల్గొన్నారు.పేదలకు అందుబాటులో ఉండేలా కేవలం రూ.1000 రూపాయల రిజిస్ట్రేషన్ ఫీజుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. దాదాపు 480 వధూవరులు రిజిస్ట్రేషన్ చేసుకోగా, దాదాపు 2000 మందికి పైగా కుటుంబ సభ్యులు హాజరయ్యారు. సభకు విచ్చేసిన అందరికీ అన్నప్రసాదం అందించారు.ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన అవుటి శంకర్ లింగం అందరి ప్రశంసలు పొందారు. భవిష్యత్తులో ఇంకా ఎక్కువమంది లబ్ధి పొందేలా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి వీరశైవ లింగాయత్ బలిజ సంఘం సభ్యులు పూర్తి సహకారం అందించారు.







# ఘనంగా వేవ్ సెలూన్ ప్రారంభోత్సవం





ఎల్బీనగర్, జూన్ 15, (నగర నిజం) :మన్సూరాబాద్ డివిజన్ పరిధి సహార ఎస్టేట్స్ సమీపంలో ,మన్సూరాబాద్ లో కోట్ల శివ,శ్రీ కాంత్ రెడ్డి అధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వేవ్ సెలూన్ ను అదివారం ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత ఎంపి రాజ్యసభ సభ్యులు అర్ కృష్ణయ్య, బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనంపల్లి శ్రీ నివాస్ రెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జీ సామ రంగారెడ్డి , జిహెచ్ఎంసి కార్పొరేటర్లు మన్సూరాబాద్, హయత్ నగర్, బిఎన్ రెడ్డి నగర్ చంపాపేట్ హస్తినాపురం, కొప్పుల నర్సింహ్మా రెడ్డి, కళ్లెం నవజీవన్ రెడ్డి, మెద్దు లచ్చిరెడ్డి ,వంగా మదుసూదన్ రెడ్డి, బానోత్ సుజాత నాయక్ లు మరియు బిజెపి సీనియర్ నాయకులు నరేష్ యాదవ్, చీకోటి ప్రవీణ్ లు వేర్వేరుగా హాజరై ఘనంగా ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన్సూరాబాద్ పరిసర కాలనీల వాసులకు అతి చేరువలో ఉండే విధంగా వేవ్ సెలూన్ ఏర్పాటు చేయడం అబినందనీయమన్నారు. కష్టమరలకు మంచి సేవలను అందించి వారి మన్ననలను పొంది మరిన్ని ఏర్పాటు చేయాలని అకాక్షించారు. అనంతరం నిర్వహకులు మాట్లాడుతూ మా వద్ద అనుభవజ్ఞులైన మాస్టర్ లతో వెరైటి డిజైన్ లతో హెర్ కటింగ్ చేయబడుతాయని ,మరియు హెడ్ వాస్,హెడ్ మసాజ్, టాన్ ప్యాక్, హెర్ కలర్ ,హెర్ కట్ బ్రెడ్ వంటివి పురుషులకు పురుషులు, లేడీస్ కు లేడీస్ ల చేత ఐ బ్రోష్, మేకప్ డేటన్, ఫెస్ డేటన్, హెర్ కట్,కెర్టిన్, వంటివి చేయబడుతాయని తెలిపారు.

# వడ్డెర కులస్తుల సమాధుల పున:నిర్మాణానికి ఆర్థిక సాయం

- యాచారం మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్
- సమాధుల పున:నిర్మాణానికి రూ.30 వేల ఆర్థిక సాయం



ఇబ్రహీంపట్నం, జూన్ 15 ( నగరనిజం ) : యాచారం మండలం మాల్ గ్రామంలో ఆదివారం వైకుంఠధామంలో పిచ్చిమొక్కలను తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అక్కడున్న వడ్డెర సంఘానికి చెందిన పాత సమాధులు పూర్తిగా శిథిలావస్థకు చేరిన నేపథ్యంలో వాటిని పునఃనిర్మించుకునేందుకు ముందుకొచ్చిన వడ్డెర కులస్థులకు, సంఘ సభ్యులకు యాచారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ రూ.30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామంలోని అన్ని కులాలకు తమ వంతుగా అండగా నిలుస్తామని చెప్పారు. వడ్డెర కులస్తులకు చేదోడు,వాదోడుగా ఉంటానని తెలిపారు. సమాధుల పునరుద్ధరణ ఒక సమాజ చైతన్యానికి నిదర్శనం అన్నారు. వెనకబడ్డ వడ్డెర కులస్తులను అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. ఒక మంచి పనికి చేయూత నివ్వడంలో ఎంతో సంతృప్తి ఉంటుందన్నారు. మాల్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు తమ వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ చర్య పట్ల గ్రామంలో, చుట్టూ ప్రక్కల గ్రామాలలో అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. అనంతరం వడ్డెర కులస్తులు బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మాల్ మాజీ సర్పంచ్ చిన్నోల పద్మజా జాంగిర్, యాచారం మండల వీఎచ్‌పీఎస్ అధ్యక్షులు దేరంగుల ఈశ్వరయ్య, పల్లపు విజయ్, గొల్లపల్లి భాస్కర్ గౌడ్, దేరంగుల గండయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ డాక్టర్లుగా మల్ రెడ్డి హనుమంత రెడ్డి, మేతిని రెడ్డి దంపతులు

- అవార్డులు ప్రకటించిన సుమన్ టీవీ యాజమాన్యం
- డాక్టర్ హనుమంత రెడ్డి, మేతిని రెడ్డి దంపతులు శంషాబాద్ (మం) లోని శంకరాపూర్ వాసులు
- ప్రస్తుతం కేర్ ఆస్పత్రిలో విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ హనుమంత్ రెడ్డి దంపతులు









రాజేంద్రనగర్, జూన్ 15(నగరనిజం ప్రతినిధి):హైదరాబాద్ లోని కేర్ ఆస్పత్రిలో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ మల్ రెడ్డి హనుమంత్ రెడ్డి తో పాటు ఆయన సతీమణి డాక్టర్ మేతిని రెడ్డి దంపతులు తెలంగాణలో ఉత్తమ డాక్టర్లుగా అవార్డులు సొంతం చేసుకున్నారు. ఈ మేరకు ప్రముఖ టీవీ ఛానల్ సుమన్ టీవీ యాజమాన్యం ఈ అవార్డులను ప్రకటించింది. ఉత్తమ డాక్టర్లుగా అవార్డు అందుకున్న డాక్టర్ మల్ రెడ్డి హనుమంత రెడ్డి (కేర్ హాస్పిటల్ సీనియర్ కార్డియాలజిస్ట్), డాక్టర్ మేతిని రెడ్డి(స్కిన్ స్పెషలిస్ట్ ఒలివా హాస్పిటల్,గచ్చిబౌలి) దంపతులు రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ వాస్తవ్యులు. శంషాబాద్ మండలం లోని శంకరాపూర్ గ్రామానికి చెందిన మల్ రెడ్డి హనుమంత్ రెడ్డి ప్రముఖ కార్డియాలజిస్ట్. ప్రస్తుతం ఆయన బంజారాహిల్స్ లోని కేర్ హాస్పిటల్ లో సీనియర్ కార్డియాలజిస్ట్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. గుండె జబ్బు మరణాల తో పాటు వాటి నియంత్రణ కు సంబంధించి డాక్టర్ మల్ రెడ్డి హనుమంత్ రెడ్డి ఇటీవల సింగపూర్ లో ప్రత్యేక శిక్షణ పొందారు. గుండె జబ్బు మరణాల సంఖ్యను తగ్గించడానికి ఆయన అనేక సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ఇందుకోసం తన సతీమణి డాక్టర్ మేతిని రెడ్డి (స్కిన్ స్పెషలిస్ట్) తో కలిసి తాను పుట్టిన గడ్డ శంషాబాద్ సహా అనేక ప్రాంతాల్లో ఆయన గుండె జబ్బుల పై ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. గుండెపోటుకు గురైన వ్యక్తులకు సీపీఆర్ నిర్వహించడం ద్వారా ఏ విధంగా కాపాడవచ్చు అనే అంశంపై జనాలకు అవగాహన కల్పించడానికి డాక్టర్ హనుమంత్ రెడ్డి, డాక్టర్ మేతిని రెడ్డి దంపతులు విశేషంగా కృషి చేస్తున్నారు. డాక్టర్ హనుమంత రెడ్డి సతీమణి డాక్టర్ మేతిని రెడ్డి ప్రస్తుతం హైదరాబాద్ గచ్చిబౌలి లోని ఒలివ స్కిన్ మరియు ఎయిర్ క్లినిక్ ఆసుపత్రిలో సీనియర్ డాక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రముఖ టీవీ ఛానల్ సుమన్ టీవీ యాజమాన్యం తెలంగాణ రాష్ట్రంలో ఉత్తమ డాక్టర్లను ఎంపిక చేసి అవార్డులను ప్రకటించింది. ఈ మేరకు శంషాబాద్ మండలం లోని శంకరాపూర్ గ్రామానికి చెందిన కేర్ ఆస్పత్రి సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ మల్ రెడ్డి హనుమంత్ రెడ్డి తో పాటు ఆయన సతీమణి డాక్టర్ మేతిని రెడ్డి లను ఉత్తమ డాక్టర్లుగా ఎంపిక చేసి అవార్డులు బహుకరించింది.

**• అవార్డులతో బాధ్యత పెరిగింది - డాక్టర్ మల్ రెడ్డి, మేతిని రెడ్డి దంపతులు**

సుమన్ టీవీ యాజమాన్యం తెలంగాణలో ఉత్తమ డాక్టర్లుగా తమకు అవార్డులు బహుకరించడం పట్ల డాక్టర్ మల్ రెడ్డి హనుమంత్ రెడ్డి, డాక్టర్ మేతిని రెడ్డి దంపతులు ఆనందం వ్యక్తం చేశారు. ఉత్తమ డాక్టర్లుగా తమకు అవార్డులు బహుకరించిన సుమన్ టీవీ యాజమాన్యానికి వారు కృతజ్ఞతలు చెప్పారు.ఈ అవార్డులతో తమపై బాధ్యత మరింతగా పెరిగిందని వారు అభిప్రాయపడ్డారు. ఇందుకోసం దోహదపడ్డ ప్రతి ఒక్కరికీ డాక్టర్ హనుమంత్ రెడ్డి, డాక్టర్ మేతిని రెడ్డి కృతజ్ఞతలు చెప్పారు.

# గద్దర్ అవార్డు గ్రహీత మద్దలి వెంకటేశ్వరరావును సన్మానించిన సామాజిక కార్యకర్త గౌనికాడి యాదయ్య



వనపర్తి జిల్లా: నగర నిజం జూన్ 15 కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు మద్దలి వెంకటేశ్వరరావు కి తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డు ఇవ్వడంతో వనపర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడంతో ఆ కార్యక్రమంలో పాల్గొని గద్దర్ అవార్డు గ్రహీత మద్దలి వెంకటేశ్వరరావు ని శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన సామాజిక కార్యకర్త గౌనికాడి యాదయ్య. ఆయన మాట్లాడుతూ సామాజిక దృక్పథంతో, గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వ్యాప్తి కోసం చదువుకోవాలి అనే సినిమా నిర్మించి ఆ సినిమాను తెలుగు రాష్ట్రాలలో ప్రదర్శించడంతో మంచి గుర్తింపు రావడంతో చదువుకోవాలి సినిమా నిర్మాత అయినా మద్దలి వెంకటేశ్వరరావు కి తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డు రావడం జరిగింది అన్నారు. గద్దర్ అవార్డు మన జిల్లా వాసికి వచ్చినందుకు చాలా సంతోషం గా ఉంది అని గౌనికాడి యాదయ్య అన్నారు.

# బీసీ కులాల్లో చైతన్యం సృష్టించేందుకు "మన ఆలోచన సాధన సమితి (మాస్)"





శంషాబాద్, మే 27 (నగర నిజం): బీసీ కులాల్లో చైతన్యం సృష్టించేందుకు "మన ఆలోచన సాధన సమితి (మాస్)" నిర్వహిస్తున్న గ్రామ బాట కార్యక్రమం క్రమంలో శంషాబాద్ మండలంలోని నర్కూడ రోడ్ వద్ద పద్మావతి ఫంక్షన్ హాల్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమం మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైంది. రాజేంద్రనగర్ అసెంబ్లీ పరిధిలో నిర్వహించిన ఈ సమావేశానికి పంతంగి విఠలయ్య గౌడ్ అధ్యక్షత వహించగా, రాళ్లబండ పవన్ కుమార్ కార్యక్రమాన్ని సమన్వయపరిచారు. సమావేశానికి "మాస్" వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు, వ్యవస్థాపక సభ్యులు గడ్డం నరసింహ గౌడ్, చేవెళ్ల ప్రసాద్, పంతులు చెన్నయ్య, సిద్దులు, రమేశ్వరయ్య, మనోజ్ ముదిరాజ్, దనరాజ్ యాదవ్, అశోక్ రజక, బాల మల్లేష్, గణేష్, అక్కి నర్సింహులు, నేరరెళ్ల దేవేందర్ జీ, ఆవుల వెంకట్ యాదవ్, గోద మల్లికార్జున్ గౌడ్, పెద్దవురా బ్రహ్మయ్య, నాంపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీసీ ఉద్యమకారులు, మేధావులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. బీసీ సామాజిక, రాజకీయ హక్కుల సాధనకు అందరూ ఐక్యంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని ప్రాంతాల్లో గ్రామ బాట కార్యక్రమం కొనసాగనుందని నిర్వాహకులు తెలిపారు.

# మౌలిక సదుపాయాలే అభివృద్ధికి ఆధారం



మన్సూరాబాద్, జూన్ 15 (నగర నిజం):ప్రతి ఓటుకు విలువనిస్తూ, మౌలిక సదుపాయాలే అభివృద్ధికి ఆధారం అన్న తత్వంతో మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని హయత్ నగర్ ప్రాంతంలోని పలు కాలనీల్లో సి.సి రోడ్లు, భూగర్భ డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల పనులను జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల హామీల ప్రకారం దినదిన అభివృద్ధి చెందుతున్న కాలనీలకు అవసరమైన మౌలిక సదుపాయాలను దశలవారీగా అందజేస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. పలు కాలనీల్లో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలు ఇలా ఉన్నాయి:

- **పవనగిరి కాలనీ ఫేస్ -2లో సుమారు 36 లక్షల వ్యయంతో సి.సి రోడ్**
- **ఫేస్ -1లో 13 లక్షలతో సి.సి రోడ్**
- **ఆదిత్య నగర్ కాలనీలో 23 లక్షలతో సి.సి రోడ్**
- **రాజరాజేశ్వరి కాలనీలో 3 లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పనులు**

ఈ నిధులను మంజూరు చేయడంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ స్వయంగా సమస్య స్థలానికి వచ్చి పరిశీలించి తక్షణమే స్పందించడం అభినందనీయమని కార్పొరేటర్ పేర్కొన్నారు. కాలనీల అభివృద్ధికి సంబంధించి జిహెచ్ఎంసి అధికారులతో ప్రత్యేక సమీక్షలు నిర్వహించామని, తద్వారా అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తున్నామని వివరించారు.ఇంకా పలు కాలనీలలో స్ట్రీట్ లైట్లు, హైమాస్ట్ లైట్లు, విద్యుత్ స్తంభాలు, సి.సి రోడ్లు, భూగర్భ డ్రైనేజీ కోసం అర్జీలు సమర్పించామని, త్వరలోనే దశలవారీగా వాటి పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు కృష్ణ గౌడ్, మురళీధర్ రెడ్డి, సాయిలు గౌడ్, చ.నరసింహ, కె.నరసింహ, వేణుగోపాల్ రెడ్డి, చ.జాన్, కుమారస్వామి, రమణ రెడ్డి, ఎం.వెంకటేష్, రామ్ గోపాల్, సందీప్ తదితరులు, బిజెపి నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లు తేల్చి ఎన్నికలు నిర్వహించాలి

- బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్ డిమాండ్




వనపర్తి జిల్లా: నగర నిజం జూన్ 15 రాష్ట్రంలో బీసీలకు విద్య. ఉద్యోగ ఉపాధి. రాజకీయ రంగాలలో 42% రిజర్వేషన్ అమలు చేసి తీరుతామని గత అసెంబ్లీ ఎన్నికల ముందు బీసీ డిక్లరేషన్ పేరుతో ఈ ప్రభుత్వం రాష్ట్రంలోని అత్యధిక జనాభా కలిగిన బీసీలను మరోసారి మోసం చేయడానికి కుట్ర చేస్తుందని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సీనియర్ న్యాయవాది మున్నూరు రవీందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆగ మేఘాల మీద బీసీ రిజర్వేషన్లను ప్రవేశపెట్టినట్లు హంగామా సృష్టించి ఢిల్లీలో సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పెద్దలు ఈ రాష్ట్ర బీసీ ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీల రిజర్వేషన్ల పైన ఈ ప్రభుత్వం స్వస్థత ఇచ్చి రిజర్వేషన్ల అంశం తీర్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశానికి ఆదర్శంగా బీసీల రిజర్వేషన్ బిల్లు ఆమోదించినట్లు ఢిల్లీలో గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వం బీసీ బిల్లు ఎక్కడుందని ఈ విషయంపై స్పష్టంగా ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించి చేతులు దులుపుకున్నదని రాజ్యాంగపరమైన రిజర్వేషన్ కల్పించాలని అప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలపైన చిత్తశుద్ధి బయటపడుతుందని అన్నారు. పార్టీలపరంగా బీసీలకు రాజకీయాలలో 42% రిజర్వేషన్ అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ తరఫున 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని మిగతా పార్టీలు కూడా ఇవ్వాలని ఈ ప్రభుత్వం కొర్రీలు పెట్టడం డిమాండ్ చేయడం సిగ్గుచేటని అన్నారు. ప్రభుత్వం తక్షణమే రాజ్యాంగపరమైన రిజర్వేషన్లను అమలు చేయాలని ఆయన సందర్భంగా సూచించారు. ఇప్పటివరకు చేసిన బిసి రిజర్వేషన్ బిల్లు పైన చర్చనీయాంశంగా మారిందని జూలై నెలలో స్థానిక సంస్థల ఎన్నికలకు ఆర్భాటం చేస్తున్న ఈ ప్రభుత్వం రిజర్వేషన్లను వెంటనే తేల్చాలని ఆయన కోరారు. బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఈ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లును అశాస్త్రీయం పద్ధతిలో కులగణ సర్వేను నిర్వహించిందని అన్నారు. కులగన సర్వేలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని బీసీ జనాభాను స్పష్టంగా ప్రకటించలేదని అందుకే మళ్ళీ మొక్కుబడిగా కులకన సర్వేను నిర్వహించిందని ఆయన అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు కాకపోవడం వల్ల పాత రిజర్వేషన్ల పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయని స్థానిక సంస్థల ఎన్నికలు బీసీలకు ఈసారి పాత పద్ధతుల్లోనే రిజర్వేషన్ అమలు చేసే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 56.33 శాతం బీసీలు ఉన్నారని 17.43 శాతం శాతం ఎస్టీ జనాభా ఉన్నట్లు ప్రభుత్వం జరిపిన కులగన సర్వేలో బయటపడిందని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లను 50%కు కంటే మించరాదని సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పు మేరకు ఇవి అమలు కానున్నట్టు తెలుస్తుందని అన్నారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యేక కమిషన్ ఈ అంశంపై లోతైన అధ్యయనం చేసిందని ప్రభుత్వానికి నివేదిక కూడా పంపిందని ఆయన అన్నారు. ప్రత్యేక కమిషన్ పంపిన నివేదికలో రాష్ట్రంలో 12 వేల 848 గ్రామపంచాయతీలు 570 ఎంపీటీసీల స్థానాల వారిగా రిజర్వేషన్లు అమలుకు సంబంధించి ప్రత్యేక కమిషన్ మన సిఫారసులు చేసిందని ఆయన పేర్కొన్నారు. ఏది ఏమైనప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రిజర్వేషన్లు ఇప్పటికీ అమలు కాకపోవడం వల్ల 2019 నాటి రిజర్వేషన్లే అమలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని ఆయన ఈ సందర్భంగా అన్నారు. బీసీల పట్ల ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని కేవలం రాజకీయ లబ్ధి కోసం బీసీలను పావులాగా వాడుకుంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతకాలం బీసీలు అత్యధిక జనాభా ఉన్నప్పటికీ రాజకీయ రంగాల్లో విద్యా ఉద్యోగ రంగాలలో వెనుకబడి పోయారని మళ్ళీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో మరో మోసానికి గురి అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని ఆయన తీవ్ర స్థాయిలో ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వెంటనే రిజర్వేషన్లను 42% పెంచుతూ ఎన్నికల నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

# రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కారం
- తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి లిక్కి వెంకట్ రెడ్డి
- నేడు మేడిపల్లి గ్రామంలో భూ రెవెన్యూ సదస్సు



ఇబ్రహీంపట్నం, జూన్ 15 ( నగరనిజం ) : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ చట్టంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి లిక్కి వెంకట్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం ఒక స్పష్టమైన చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. చాలాకాలంగా రైతులు భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పట్టాదారు పాసుపుస్తకంలో పేర్లు తప్పుగా నమోదు కావడం, భూ విస్తీర్ణం తప్పుగా నమోదు కావడం వంటి సమస్యలతో పాటు మరెన్నో సమస్యలను పరిష్కరించేందుకు నూతన 'చట్టం ఎంతో దోహదపడుతుందని వివరించారు. రెవెన్యూ సదస్సులలో భూమికి సంబంధిత సమస్యల అర్జీలను స్వీకరించి అధికారులు అక్కడే పరిశీలించి పరిష్కరిస్తారని తెలిపారు. భూ వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను కొత్త చట్టంలో పొందుపరిచిందని స్పష్టం చేశారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను అన్ని విధాలా మోసం చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సులను రైతులు భూ యజమానులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రతి అర్జీకి తగు న్యాయం జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ఆయన స్పష్టం చేశారు. రెవెన్యూ భూ సదస్సులను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులంతా కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. నేడు మేడిపల్లిలో భూ రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరుగుతుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## ఉచిత ఆర్థోపెడిక్ హెల్త్ చెకప్‌కు "విశేష స్పందన"







హయత్ నగర్, జూన్ 15 (నగర నిజం):కుంట్లూరు శ్రీ ఇష్టకామేశ్వరి దేవాలయం సమీపంలో ఆదివారం నిర్వహించిన ఉచిత ఆర్థోపెడిక్ హెల్త్ చెకప్‌కు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమాన్ని హయత్ నగర్ రాజేశ్వరి నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో, ఎంబిబిఎస్, డి ఆర్థో (గోల్డ్ మెడలిస్ట్), డి ఎన్ బి ఆర్థోపెడిక్స్, ఎఫ్ ఐ జె ఆర్, ఎమ్ ఎన్ ఎ ఎమ్ ఎస్, కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ ఎం.ఎస్. విశ్వనాథ్ నేతృత్వంలో నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంప్‌కి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తన ఆరోగ్య పరిస్థితులపై పరీక్షలు చేయించుకున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు బోన్ స్క్రీనింగ్ టెస్టులు చేయించుకున్నారు. చెకప్ అనంతరం అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. అంతేగాక, హెల్త్ ఇన్సూరెన్స్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం.ఎస్. విశ్వనాథ్ మాట్లాడుతూ, "పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టాం. భవిష్యత్తులో ఇంకా ఎక్కువ మందిని లబ్ధి పొందేలా మరిన్ని ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తాం" అని తెలిపారు.

## తాండూర్ జిఎంకే డబ్ల్యూపిఎల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ సీజన్-1

- విజేత ఆల్ఫర్ ఖాన్ 11 జట్టు
- రన్నరప్ గా జిఎంకే 9 క్రికెట్ జట్టు
- విజేతలకి బహుమతులు అందజేసిన భారత మాజీ క్రికెట్ కెప్టెన్, మాజీ పార్లమెంటు సభ్యులు అజహరుద్దీన్ తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి
- జిఎంకే చైర్మన్ బిల్డర్స్ ముజీబ్ ఖాన్








నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 15 :విలియమూన్ ప్రీమియర్ లీగ్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ సీజన్ వన్ ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠ భరితంగా కొనసాగింది. వికారాబాద్ జిల్లా తాండూర్ లో గత పదిహేను రోజులుగా విలియం మూన్ మైదానం లో కొనసాగిన క్రికెట్ మ్యాచ్ లో అరవై ఐదు క్రికెట్ జట్లు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథులుగా భారత మాజీ క్రికెట్ కెప్టెన్, మాజీ పార్లమెంటు సభ్యులు అజహరుద్దీన్ , తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి , జిఎంకే చైర్మన్ బిల్డర్స్ ముజీబ్ ఖాన్ హాజరైనారు. ఈ టోర్నమెంట్లో గెలుపొందిన క్రికెట్ జట్టు ఆల్ఫర్ ఖాన్ 11 జట్టుకి రూ.50వేలతో పాటు ట్రోఫీ, అదేవిదంగా రన్నరప్ గా నిలిచిన జిఎంకే 9 క్రికెట్ జట్టుకి రూ.25వేలతో పాటు ట్రోఫిని అతిథుల చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తాండూర్ లో క్రికెట్ మైదానానికిసీఎం సహకారంతో 10 ఎకరాలు భూమిని కేటాయించడం జరుగుతుందని అన్నారు. అజహరుద్దీన్ అప్పటి కాలంలో ప్రారంభంలోనేసెంచరీ కొట్టి అదరగొట్టారని గుర్తు చేశారు. గెలుపోటములు సహజమని...పాల్గొన్న క్రికెట్ జట్లకు ఈ సందర్బంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, క్రికెట్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## "రాజేష్ ఫేమస్ ఫిష్ స్టాల్"లో అన్ని రకాల లైఫ్ ఫిష్ రివర్ అండ్ సీ ఫుడ్ చేపల లభ్యం










మన్సూరాబాద్, జూన్ 15 (నగర నిజం):మన్సూరాబాద్ సహారా ఎస్టేట్ ఫస్ట్ గేట్, శ్రీ బాలాజీ నగర్ కాలనీ కమాన్ ఎదురుగా రాజేష్ ఫేమస్ ఫిష్ స్టాల్ చేపల దుకాణం ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. ప్రొప్రైటర్ రాజేష్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ ఫిష్ స్టాల్‌లో అన్ని రకాల లైవ్ ఫిష్, నదీ చేపలు, సముద్రపు చేపలు ఒకేచోట లభిస్తున్నాయి. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ, "మా వద్ద బొచ్చ, రవ్వ, కొర్రమీనా వంటి రివర్ ఫిష్‌లు, వంజరం, పాంప్లెట్, కుయింగా, బొమ్మిడాయి, కట్టి పరిగెలు, సొర చేపలు, లైవ్ పీతలు, రొయ్యలు వంటి అన్ని రకాల సముద్రపు చేపలు అందుబాటు ధరల్లో లభిస్తున్నాయి. అలాగే ఫిష్ పీసెస్, బట్టర్ ఫిష్, సాల్మన్, పండుపార, డోల్డ్ ఫిష్, రెడ్ పండు గప్ప, వైట్ పామ్లెట్, రొయ్యలు తదితర చేపలు హోల్సేల్ మరియు రిటైల్ ధరల్లో లభ్యమవుతాయి" అని తెలిపారు. అలాగే శుభకార్యాల కోసం అవసరమైన చేపలను ఆర్డర్‌పై సప్లై చేసే సౌకర్యం కూడా కల్పించామని చెప్పారు. ప్రత్యేకంగా గోదావరి ప్రాంతం నుంచి సరఫరా అయ్యే తాజా చేపలు కస్టమర్లకు సరసమైన ధరలకు అందుబాటులో ఉంటాయని చెప్పారు. వ్యాపారుల కోసం హోల్సేల్ ధరల్లో భారీగా చేపల సరఫరా చేయగలమని, తక్కువ ధరకు లభించేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. చేపలు కావాల్సిన వారు నేరుగా వచ్చి తీసుకెళ్లవచ్చని, అవసరమైతే ఇక్కడే కోసి కూడా అందజేస్తామని పేర్కొన్నారు. తాము నమ్మకంగా, నాణ్యతతో, స్వచ్ఛమైన చేపలను అందిస్తున్నామని, స్థానిక ప్రజలు తప్పకుండా మా స్టాల్‌కి వచ్చి రుచి చూడాలని కోరారు.

**ఆర్డర్ల కోసం 7730052877, 8374915958, 9030837966, 8143258857 నెంబర్లకు సంప్రదించాల్సిందిగా తెలిపారు.**

## ఫ్రాంక్ ఫర్ట్ లుఫ్తాన్సా విమానానికి బాంబు బెదిరింపు

- టేకాఫ్ తరువాత కొద్ది దూరం ప్రయాణించి తిరిగి ఫ్రాంక్ ఫర్ట్ వెళ్లిపోయిన విమానం
- శంషాబాద్ విమానాశ్రయంలో అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బంది
- విస్తృతంగా తనిఖీలు
- విజిటర్స్ గ్యాలరీ మూసివేత








రాజేంద్రనగర్, జూన్ 15(నగరనిజం ప్రతినిధి):ఫ్రాంక్ ఫర్ట్ నుండి హైదరాబాద్ వస్తున్న లుఫ్తాన్సా ఎయిర్ లైట్స్ విమానానికి గుర్తు తెలియని దుండగులు బాంబు బెదిరింపు చేశారు. ఈ మేరకు ఆదివారం నాడు మెయిల్ ద్వారా సందేశం పంపిన ఆగంతకులు....లుఫ్తాన్సా విమానాన్ని ( ఎల్ హెచ్ 752) పేల్చి వేస్తామని హెచ్చరించారు. దీంతో ఫ్రాంక్ ఫర్ట్ నుండి టేకాఫ్ తీసుకున్న విమానం హైదరాబాద్ రాకుండానే తిరిగి ఫ్రాంక్ ఫర్ట్ కు వెళ్ళిపోయింది. మరోవైపు బాంబు బెదిరింపు సందేశంతో శంషాబాద్ విమానాశ్రయంలో అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బంది.... విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.... ఫ్రాంక్ ఫర్ట్ నుండి హైదరాబాద్ బయలుదేరిన లుఫ్తాన్సా ( ఎల్ హెచ్ 752) విమానానికి గుర్తుతెలియని దుండగులు బాంబు బెదిరింపు మెసేజ్ సందేశం పంపారు. అయితే అప్పటికే ఫ్రాంక్ ఫర్ట్ నుండి టేకాఫ్ తీసుకున్న విమానం.... కొద్ది దూరం ప్రయాణించాక గాల్లో చక్కర్లు కొట్టి తిరిగి ఫ్రాంక్ ఫర్ట్ విమానాశ్రయానికి వెళ్ళిపోయింది. మరోవైపు బాంబు బెదిరింపు సందేశంతో అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బంది.... శంషాబాద్ విమానాశ్రయంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. కొంతసేపు విజిటర్స్ గ్యాలరీని మూసివేసి సందర్శకులపై ఆంక్షలు విధించారు. మరోవైపు ఈ వ్యవహారంపై శంషాబాద్ విమానాశ్రయం ఔట్ పోస్ట్ పోలీసులు కేసులు నమోదు చేసి విచారణ సాగిస్తున్నారు.

## మంత్రిగర్గ సమావేశంలో పార్ట్ టైం అద్యాపకులపై నిర్ణయం తీసుకోవాలి:టీజీఆప్ట రాష్ట్ర అధ్యక్షులు డా. ఎర్రం నాగేంద్రం



ఉస్మానియా యూనివర్శిటీ జూన్ ( 15 నగరనిజం)తెలంగాణ రాష్ట్ర పార్ట్ టైం లెక్చరర్ అసోసియేషన్( టీజీ ఆప్ట) ప్రతినిధులు విద్యాకమిషన్ సభ్యులు అయిన ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వర్ రావు, డా. చారకొండ వెంకటేష్ లను కలిసి ,అదేవిధంగా ఉన్నత విద్యా మండలి సభ్యులను కలిసి మా సమస్యలు తెలిపాము. పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు ప్రభుత్వ సహాయం తదితర అంశాలను విద్యాకమిషన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 12 యూనివర్సిటీలో పనిచేస్తున్నటువంటి పార్ట్ టైం అధ్యాపకులం అందరం సంఘటితంగా సంయుక్తంగా ప్రజా పాలనకు సపోర్ట్ చేసిన వ్యక్తులుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేసిన వ్యక్తులుగా రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్నటువంటి 900 మంది పార్ట్ టైం లెక్చర్లకు 12 నెలల జీతం(ఎం టి ఎస్ / బేసిక్ పే) అయినా కన్సల్టెడ్ పేమెంట్ అయినా 12 నెలల జీతం ఇస్తూ.... మా యొక్క ఆర్థిక అసమానతలను సరిసిద్ది ఆర్థిక భరోసా ఇస్తారని ఆశిస్తున్నామని, ప్రపంచంలోనే ఉన్నత చదువులు చదివిన మేము పీహెచ్డీలు పూర్తి చేసుకుని యూనివర్శిటీ లలో చదువువుకున్న మొదటితరం విద్యార్థులం కావడం, తెలంగాణ ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్న వాళ్ళం కావడం, అయినా గతప్రభుత్వం మమ్మల్ని పట్టించుకోలేదు. వీలైనంత త్వరలో ప్రత్యేక చొరవ తీసుకొని పార్ట్ టైం అధ్యాపకులకు 12 నెలలు జీతాలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. గత ప్రభుత్వం నుంచి గుర్తింపు గత పదిసంవత్సరాలుగా పార్ట్ టైం అధ్యాపకులకు మేలు జరగలేదని, కాంగ్రెస్ ఈ ప్రభుత్వంలో జరుగుతుందని నమ్మకం మాకుందని, రేపు జరగబోయే మంత్రివర్గ సమావేశంలో తెలంగాణ అల్ యూనివర్శిటీ పార్ట్ టైం అధ్యపకుల సమస్యలపై నిర్ణయం తీసుకుంటారని కోరుకుంటున్నాము. దయచేసి మా యొక్క విజ్ఞప్తిని మన్నించి మా యొక్క సాధక బాధలు తెలిసిన వ్యక్తిగా మా తరపున నిలబడే వ్యక్తిగా ప్రజాపాలనకు నాయకత్వం వహిస్తున్నటువంటి ముఖ్యమంత్రి మాకు తప్పనిసరిగా న్యాయం చేస్తారని ఆశిస్తున్నామని, ఈ రాష్ట్రంలో అంగన్వాడి కార్యకర్తలు ఆశవర్కర్లు పారిశుద్ధ కార్మికులకు సైతం నేలకు జీతాలు ఉన్నాయి. కానీ యూనివర్సిటీ స్థాయిలో చదువుకొని ప్రపంచంలోనే ఉన్నత విద్య అయినటువంటి పీహెచ్డీ పూర్తిచేసి టీచింగ్ చేస్తున్న మాకు గంట గంటకు జీతాలు , ఆదివారం, సెలవు దినాలు, గణతంత్ర దినోత్సవం, స్వాతంత్ర దినోత్సవం ఇలా నెల జీతం లేకపోవడం చాలా బాధాకరం మా యొక్క జీవితాలు అగమ్యగోచరంగా ఉన్నాయని ముఖ్యమంత్రి తో మాట్లాడి మా సమస్యకు పరిష్కారం చూపాలని సైన్స్, ఆర్ట్స్ తేడా లేకుండా 12 నెలల జీతం వచ్చేలా చూడాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ప్రొఫెసర్ విశ్వేశ్వర్ రావు , డా చారకొండ వెంకటేష్ లు మీ సమస్య పరిష్కారానికి కృషిచేస్తామని తెలిపారు. అంతకు ముందు మంత్రి మండలి ,ప్రభుత్వ సలహాదారులు అందరినీ కలిశాము, విద్యాశాఖ కార్యదర్శి లను కలిశాము అయినా మా సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. ఈ కార్యక్రమంలో టిజిఆప్ట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డా.ఎర్రం నాగేంద్రం, వ్యవస్థాపక అధ్యక్షులు డా.మేడి రమణ, ఉపాదక్షులు డా. ఎం.కుమార స్వామి, డా. బి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ డా. పి శ్రీలక్ష్మి రెడ్డి, (సైఫాబాద్ కళాశాల), వర్కింగ్ ప్రెసిడెంట్ డా.మంచాల లింగస్వామి,(ఉస్మానియా యూనివర్శిటీ సైన్సు కళాశాల), డా. బి. కవిత,( వీర నారి చాకలి ఐలమ్మ మహిళ విశ్వవిద్యాలయం) సైఫాబాద్ కళాశాల అధ్యక్షులు డా.కె శేఖర్, నిజాం కళాశాల ప్రతినిధి డా.కె.యుగందర్, డా ఎం. మహేష్, డా ఏ. కొండల్, డా భీమ్ రావు, డా. మాధవి( జెనెటిక్స్ విభాగం), డా.పల్లవి ,డా.సుభాష్, డా. ఎండి ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్‌గా పి. ప్రావీణ్య ఐ.ఏ.ఎస్ బాధ్యతలు స్వీకరణ



**మెదక్ బ్యూరో/నగర నిజం:తేదీ: సంగారెడ్డి జిల్లాసంగారెడ్డి ఐ బి గెస్ట్ హౌస్ కి చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య గారికి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్ డి ఓ రవీంధర్ రెడ్డి మొక్కలు అందజేసి స్వాగతం పలికారు.అనంతరం కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో నూతన జిల్లా కలెక్టర్ గా పి. ప్రావీణ్య, ఐఏఎస్, శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.2016 బ్యాచ్ ఐఏఎస్ అధికారైన పి. ప్రావీణ్య గతంలో హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా, అలాగే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా, అదనపు కమిషనర్‌గా అనేక పరిపాలనాత్మక బాధ్యతలు నిర్వహించారు.**

# అంతర్జాతీయ యోగా వేడుకలకు సన్నద్ధం కండి -శ్రీ వివేకానంద యోగా సమితి అధ్యక్షుడు ఓరుగంటి భద్రయ్య గుప్తా

- 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ముస్తాబవుతున్న కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్
- విస్తృత ఏర్పాట్లు చేస్తున్న నిర్వాహకులు
- వేడుకల కోసం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డిని ఆహ్వానించిన నిర్వాహకులు





రాజేంద్రనగర్, జూన్ 15(నగరనిజం ప్రతినిధి):జూన్ 21వ తేదీన రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని కాటేదాన్ స్పోర్ట్స్ మైదానం కేంద్రంగా తలపెట్టిన 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకల్లో పాల్గొనేందుకు ప్రజలు సిద్ధం కావాలని శ్రీ వివేకానంద యోగా సమితి అధ్యక్షుడు ఓరుగంటి భద్రయ్య గుప్తా గురూజీ పిలుపునిచ్చారు.యోగాతో మనిషి సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా జీవించ వచ్చునని ఓరుగంటి భద్రయ్య గుప్తా గురూజీ అభిప్రాయపడ్డారు.జూన్ 21వ తేదీన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని రాజేంద్రనగర్ పరిధి కాటేదాన్ లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో యోగా దినోత్సవ వేడుకల కోసం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు ఆదివారం నాడు శ్రీ భద్రయ్య గుప్తా గురూజీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడిన భద్రయ్య గుప్త గురూజీ.... జూన్ 21వ తేదీన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రకటించారు. నిత్యం యోగా సాధనతో మనిషి జీవన ప్రమాణాలు ఎంతగానో మెరుగుపడతాయని చెప్పారు. దైనందిన జీవితంలో యోగా ఒక భాగం కావాలని ఓరుగంటి భద్రయ్య గుప్తా గురూజీ ప్రజలకు పిలుపునిచ్చారు.ఆరోగ్యవంతమైన జీవితం కోసం ప్రతి ఒక్కరు యోగాను అలవాటు చేసుకోవాలని సూచించారు. జూన్ 21వ తేదీన కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో తలపెట్టిన 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకల్లో ప్రజలంతా భాగస్వాములు కావాలని భద్రయ్య గుప్తా గురూజీ పిలుపునిచ్చారు.

**• యోగా పై అవగాహన ర్యాలీ**

ఈ సందర్భంగా యోగా పై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ దుర్గా నగర్, మార్కండేయ నగర్, కాటేదాన్, గణేష్ నగర్ ప్రాంతాల మీదుగా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ప్రతిరోజు యోగా చేద్దాం.... ఆరోగ్యవంతంగా జీవిద్దాం అంటూ ఈ సందర్భంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

**• వేడుకలకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు నేతలను ఆహ్వానించిన నిర్వాహకులు**

జూన్ 21వ తేదీన కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో నిర్వహించ తలపెట్టిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకల్లో పాల్గొనాల్సిందిగా స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ టి ప్రేమ్ దాస్ గౌడ్,యోగాసన విశారద వ్యవస్థాపక అధ్యక్షుడు బీరెల్లి చంద్రారెడ్డి, వైఫ్ అండ్ బిజినెస్ కోచ్, ట్రైనర్, మోటివేషన ల్ స్పీకర్ మహేంద్ర గురు తదితరులను నిర్వాహకులు ఆహ్వానించారు. ఈ మేరకు ఆదివారం నాడు స్వయంగా వారి నివాసాలకు వెళ్లి యోగ వేడుకలకు ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో యోగా సమితి కార్యదర్శి బి.కృష్ణయ్య, సంస్థ ప్రతినిధులు వెంకటేశ్వర్ రావు గురూజీ, రవీంచర్, ఎల్లప్ప , సురేష్, డా. ప్రకాష్, బాస మ హేందర్, శంకర్ కుమార్, పద్మజ , సునీత, సరిత, బాబుయాదవ్, వీరేందర్ యాదవ్, విజయ లక్ష్మి, భారతి, మంగమ్మ, సితా రాంపాండు,బాబు రామ్, నర్సింహా, ఆజాద్, మాలతి, మనోజ్ రానా, లాల్ జీ మహేష్, పాండురంగం. మనోష్, వెంకటేష్ యాద వ్ , రమేష్ గుప్త, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



**మెదక్ బ్యూరో: నగర నిజం: సిద్దిపేట :జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన హైమవతి హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంత్రి పొన్నం ని మర్యాద పూర్వకంగా కలిశారు..**



**మెదక్ బ్యూరో/ నగర నిజం: సిద్దిపేట జిల్ల హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తి, ఏసిపి సదానందం జిల్లా కలెక్టర్ నీ మర్యాద పూర్వకంగా కలసీ మొక్కను అందజేశారు.**



**మెదక్ బ్యూరో/ నగర నిజం: సిద్దిపేట: జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి నిర్వహించిన జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి గారు పాల్గొనారు. రైతునేస్తం' కార్యక్రమం లో భాగంగా..రేపు 16వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియం నుంచి వివిధ జిల్లాల రైతులతో ముఖాముఖి మాట్లాడనున్నారు.**



**మెదక్ బ్యూరో : నగర నిజం్న ఈ ముఖాముఖి కార్యక్రమం..రాష్ట్రవ్యాప్తంగా గల రైతు వేదికల్లో ప్రత్యక్ష ప్రసారమవుతుంది.ఈ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా లో అన్ని ఏర్పాట్లు చేసినట్లు లికలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం క్షేత్రస్థాయిలో హవేలి ఘనపూర్ మండలం రైతు వేదికలో ఏర్పాట్లను పరిశీలించారురైతు నేస్తం కార్యక్రమానికి పటిష్ట ఏర్పాటు చేసినట్లు తెలిపారు జిల్లాలో 36 రైతు వేదికలలో కొత్తగా ప్రారంభం అవ్వనున్న దృశ్య శ్రవణ మాధ్యమాలతో పాటుగా.. ఇంతకముందే ప్రారంభమైనటువంటి దృశ్య శ్రవణ మాధ్యమాలు గల21 రైతు వేదికలతో కలిపి మొత్తంగా 57 రైతు వేదికల నందు సీఎం రైతులతో ముచ్చటించనున్నారు. అని వివరించారు.**

# అభిమాన నాయకుడికి హార్దిక శుభాకాంక్షలు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, జూన్,15,(నగర నిజం): అభిమాన నాయకుడు , హైదరాబాద్ మహా నగర తొలి మేయర్ పెద్దలు బొంతు రామ్ మోహన్ కి పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు గా నియమితులయిన సందర్భంగాకార్పొరేటర్ బొంతు శ్రీదేవక్క తో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన చేతి రెడ్డి వెంకటరామిరెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ వారు భవిష్యత్తు లో మరిన్ని ఉన్నతమయిన పదవులు అధిరోహించాలని ప్రజా సేవలో నిరుపేద ప్రజలకు సేవలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చేతిరెడ్డి వెంకటరామిరెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# కమిషన్ల కోసం...ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసిన కేసిఆర్

- వందల ఎకరాల్లో ఫాహౌజ్ లు కట్టుకున్న కేసీఆర్ కుటుంబం
- బలంగా ఉన్న కేసీఆర్ ను ఐక్యతతో దెబ్బ కొట్టాలి
- కాంగ్రెస్ కు వ్యతిరేకంగా బిఆర్ఎస్ సోషల్ మీడియా దుష్ప్రచారం
- ఐక్యంగా ఉండి స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి
- కార్యకర్తల సమావేశంలో ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , జూన్ ,15,(నగర నిజం): కమిషన్ల కక్కుర్తితో కెసిఆర్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయగా, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో పరిస్థితి చక్కదిద్దుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని కొడకండ్లలో డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన నియోజక వర్గస్థాయి కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సిద్దిపేట జిల్లాలో బలంగా ఉన్న బిఆర్ఎస్ పార్టీని, కెసిఆర్ ను దెబ్బ కొట్టేందుకు పార్టీ శ్రేణులు సంఘటితంగా ముందుకెళ్లాలని సూచించారు. ముఖ్యంగా టిఆర్ఎస్ సోషల్ మీడియా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ సర్కార్ అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కమిషన్లు వచ్చే పనులకు ప్రాధాన్యత ఇచ్చిన కెసిఆర్ వేల కోట్లు కూడబెట్టుకొని వందల ఎకరాల్లో ఫా%శీ%హౌజ్ లు కట్టుకున్నట్లు విమర్శించారు. పదేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరంగా ఉండగా, కార్యకర్తల కష్టంతో అధికారం చేపట్టినట్లు తెలిపారు. ఆర్థికంగా బలంగా ఉన్న బిఆర్ఎస్ ను ఎదుర్కోవడంపై దృష్టి పెట్టి గత ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పనులపై విస్తృత ప్రచారం చేయాలని కోరారు. ముఖ్యంగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటే లక్ష్యంగా ప్రజా సమస్యలు తెలుసుకుంటూ పార్టీ తీసుకుంటున్న వివిధ కార్యక్రమాలను ప్రజల్లో చైతన్యం చేయాలని చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గంలో పార్టీ బలంగా ఉండగా, మరింత పటిష్టత కోసం పార్టీ శ్రేణులు ఇప్పటినుండే ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లాలని అన్నారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుండగా, 6 గ్యారంటీల అమలులో ముందున్నట్లు స్పష్టం చేశారు. అలాగే ప్రాజెక్టులు నిర్మాణం పేరుతో ముంపు బాధితులను కేసీఆర్ నిర్లక్ష్యం చేయగా, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. అయితే పార్టీ శ్రేణులు కెసిఆర్ కు భయపడాల్సిన అవసరం లేదని, పార్టీ గౌరవాన్ని పెంచే%శీ%దకు కష్టపడే కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని మరింత ఇనుమడింప వివరించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి అధ్యక్షత వహించగా, రాష్ట్ర మాజీ కార్పొరేషన్ చైర్మన్లు భూ%శీ% రెడ్డి, ఎలక్షన్ రెడ్డి, ఆయా నియోజకవర్గాల ఇన్చార్జిలు శ్రీనివాస్ రెడ్డి, హరికృష్ణ, గజ్వేల్ వంటిమామిడి కొండపాక మార్కెట్ కమిటీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి విజయమోహన్ శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్లు సర్దార్ ఖాన్, ప్రభాకర్ గుప్త, ఆయా మండలాల బాధ్యులు రవీందర్ రెడ్డి, తమ్మలి శ్రీనివాస్, సందీప్ రెడ్డి, కనకయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# పిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనివాస్ బాబుకు ఘన స్వాగతం



వర్గల్ మండలం, జూన్,15,(నగరం): తెలంగాణ పీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన దుద్దిల్ల శ్రీనివాస్ బాబుకు గౌరారం వద్ద సిద్దిపేట డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో కాంగ్రెస్ రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా ఎదుగుతున్నట్లు స్పష్టం చేశారు. అంతేగాకుండా వారిద్దరూ సమిష్టి నిర్ణయాలు తీసుకుంటూ పార్టీ బలోపేతం, ప్రజల సంక్షేమం లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ తప్పిదాలు పేదల పాలిట శాపంగా మారాయని, అయితే సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితినీ చక్కదిద్దుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ అన్ని వర్గాల మెప్పు పొందుతున్నట్లు పేర్కొన్నారు. పార్టీకి కార్యకర్తలే బలం కాగా, వారి కష్ట సుఖాలలో భాగస్వాములు అవుతూ కడుపులో పెట్టుకొని కాపాడుకునే బాధ్యత తమపై ఉందని స్పష్టం చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ప్రజా సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని వివరించారు.

# శ్రీ మల్లికార్జున స్వామి రెండవ వార్షికోత్సవం



**ములుగు మండలం, జూన్, 15,(నగర నిజం): కొట్యాల గ్రామంలో ములుగు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు గంగిశేటి గణేష్ గుప్తా శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం నిర్మించి రెండవ వర్షికోత్సవం పూర్తీ అయిన శుభ సందర్భంగా ఆలయంలో శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహొత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జీ వంటేర్ ప్రతాప్ రెడ్డి, భారత రాష్ట్ర సమితి రాష్ట యువజన విభాగం జుబేర్ పాషా, ములుగు మండల జెడ్పీటీసీ జయమ్మ అర్జున్ గౌడ్ ,గజ్వేల్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జీ కొమ్ము నవీన్ కుమార్, నాయకులు రవీందర్ యాదవ్, శేఖర్, యన్.కుమార్, జహంగీర్, కార్యకర్తలు తదితరులు పాల్గొనరు.**

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం



## మక్త మాసన్ పల్లి గ్రామంలో ఘనంగా శ్రీ పోచమ్మ తల్లి బోనాలు

- గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో





వర్గల్ మండలం, జూన్,15,(నగర నిజం): మక్త మాసన్ పల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ పోచమ్మతల్లి కి గౌడ సంఘం మహిళలు బోనాలతో కనుల విందుగా అంగరంగ వైభవంగా అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని ,బైండ్ల పంబాల కళాకారులతో డోలు చొప్పులతో బోనాలను ఊరేగింపుతో కన్నుల పండుగ కళాకారులు నుత్యా ప్రదర్శనలతో చేసుకుంటూ వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు. అనంతరం గౌడ సంఘం మహిళలు అమ్మవారిని అలంకరించి తీర్థ ప్రసాదాలు అమ్మవారికి నైవేద్యం అందించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు నరసింహులు గౌడ్, యాదగిరి గౌడ్ ,తిరుపతి గౌడ్, స్వామి గౌడ్ ,శివ కుమార్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, నరేష్ గౌడ్, జ్ఞానేశ్వర్ గౌడ్, దేవేందర్ గౌడ్, అజయ్ గౌడ్ ,భాను గౌడ్ ,కళాకారులు యాదగిరి, కార్తీక్, ప్రశాంత్ ,గౌతమ్ ,చంటి, తదితరులు పాల్గొన్నారు

## అర్హులకు రేషన్ కార్డులు, ఫింఛన్లు మంజూరు చేయాలి

- నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలి
- ఆరు గ్యారెంటీలతో మోసం చేస్తోన్న కాంగ్రెస్ ప్రభుత్వం
- పెన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేస్తాం
- తుర్కయంజాల్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహా రెడ్డి

ఇబ్రహీంపట్నం, జూన్ 15 ( నగరనిజం ) : ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో, రైతు సంక్షేమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని తుర్కయంజాల్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహ రెడ్డి దుయ్యబట్టారు. నిజమైన అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఎన్నికల్లో అమలు కానీ, సాధ్యం కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అన్నారు. అర్హులైన రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలన్నారు. రైతుభరోసా రైతుల ఖాతాల్లోకి జమ చేస్తామని చెప్పి మూడు ఎకరాల వరకే పరిమితం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని కోరారు. రైతులను మోసం చేసిన ప్రభుత్వాలు నిలబడిన దాఖలాలు లేవన్నారు. 420 హామీలు, ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర కావొస్తున్నా ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదని మండిపడ్డారు. కేవలం ఉచిత బస్సు పథకం తప్ప ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ ఉచిత హామీలతో ప్రజలను మభ్యపెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చేయూత ద్వారా వృద్ధులకు, వితంతువులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేల చొప్పున అధికారంలోకి రాగానే పెంచి ఇస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం నేటికీ పాత విధానాన్నే కొనసాగించడం శోషనీయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, ఆసరా ఫించన్లు వెంటనే మంజూరు చేయాలన్నారు. మహిళలకు ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలన్నారు. ఉచిత హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వానికి త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పేదల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీకే దక్కిందన్నారు. బీజేపీ హయాంలోనే బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండాను ఎగురవేయడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.

## శ్రీ పోచమ్మ తల్లి ఆలయా నిర్మాణానికి రూ లక్ష విరాళం..

- మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కృష్ణ ముదిరాజ్..



**చౌడాపూర్ మండల ప్రతినిధి జూన్ 15(నగర నిజం):పుట్టినరోజు సందర్బంగా మండల పరిధిలోని మందిపల్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి చౌడాపూర్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కృష్ణ ముదిరాజ్ రూ. 1లక్ష విరాళంగా ఇవ్వడం జరిగింది.ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ..పోచమ్మ తల్లి ఆశీస్సులు కృష్ణ ముదిరాజ్ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు.ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఆయనని సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.**

## ఇల్లు లేని ప్రతీ పేదవాడికి ఇల్లు ఇస్తాం..

- ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..
- పెమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి..



చౌడాపూర్ మండల ప్రతినిధి జూన్ 15(నగర నిజం ):మండలంలోని ఆయ గ్రామాలకు చెందిన 242 మంది లబ్ధిదారులకు మరికల్ గ్రామంలోని రైతు వేదికలో ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ లను స్థానిక నాయకులు,అధికారులతో కలిసి పరిగి ఎమ్మెల్యే,డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అందజేశారు.ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలను తీసుకున్న లబ్ధిదారులు (మహిళలు) ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వానికి,ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఉన్న నిరుపేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు.పేదవారి సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని,ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైన నిరుపేదల అందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో 7లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీసింది,రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ చిత్తశుద్ధితో అభివృద్ధి,సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని,పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని ఎమ్మెల్యే రమ్మోహన్ రెడ్డి అన్నారు.ఇళ్లు రానివారు బాధపడొద్దు,విడతలవారీగా అర్హులందరికీ ఇస్తాం అని,ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతర ప్రక్రియ అని అన్నారు.రాష్ట్రంలో ఉన్న ప్రతి పేదోడు సన్నబువ్వ తినాలనే సంకల్పంతో రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం అందిస్తున్నాం,గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు అని అన్నారు.ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే వారికి అతి తక్కువ ధరకే స్టీలు,సిమెంటు అందించే విధంగా కంపెనీలతో మాట్లాడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు.ఇచ్చిన హామీల ప్రకారం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినాఒక్కొక్క హామీని నెరవేరుస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అశోక్ కుమార్.ల్,ఎంపీడీవో సోమలింగం,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్మోహన్ శర్మ,పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,నర్సింహా రెడ్డి,దామోదర్ రెడ్డి,రాములు,సలీమ్,వెంకటయ్య గౌడ్,సత్యకుమార్,చారీ,కృష్ణజీ,మండల పార్టీ నాయకులు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## గౌరవ డాక్టరేట్ అందుకున్న రాచమల్ల సాయికుమార్





చిక్కడపల్లి/నగర నిజం: జర్నలిజం అండ్ మోటివేషనల్ విభాగంలో చేసిన విశిష్టమైన సేవలను గుర్తించి ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ హైదరాబాద్ త్యాగరాయ గాన సభలో సీనియర్ జర్నలిస్ట్, మోటివేషనల్ స్పీకర్ రాచమల్ల సాయికుమార్ కు గౌరవ డాక్టరేట్ అందజేసింది. ఈ సందర్భంగా రాచమల్ల సాయికుమార్ మాట్లాడుతూ తనకు డాక్టరేట్ రావడం ఎంతో సంతోషంగా ఉందని పూర్వజన్మ సుకృతమని, ఈ డాక్టరేట్ తో ఇంకా సమాజానికి ఏదైనా చేయాలనే ఉత్సాహం కలుగుతుందని అన్నారు. తనకి డాక్టరేట్ అందజేసిన ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ నుండి డిగ్రీ, జర్నలిజం పూర్తిచేసుకుని ఆ తర్వాత ఎన్నో అవమానాలు అట్టడుగునా ఆటంకాలు ఎదుర్కొని నిర్విరామంగా కృషి చేస్తూ 13 ఏళ్లు ఎన్నో ఓటమిల అనంతరం తన సేవలను గుర్తించి ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అందజేసిందని అన్నారు.

## మన్సురాబాద్ మధుర నగర్ రోడ్ నెంబర్ 8లో గల లైఫ్ లైన్ మెడికల్ అండ్ జనరల్ స్టోర్ లో మెరుగైన వైద్య సేవలు లభ్యం



మనసురాబాద్/ నగర నిజం : మన్సురాబాద్ డివిజన్ పరిధిలోని మధురానగర్ రోడ్ నెంబర్ 8 లో ప్రొప్రైటర్ రవి కిషోర్ గౌడ్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన లైఫ్ లైన్ మెడికల్ అండ్ జనరల్ స్టోర్ లో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి.ఈ సందర్భంగా ప్రొప్రైటర్ రవి కిషోర్ గౌడ్ మాట్లాడుతూ మావద్ద అన్ని రకాలైన రోగాలకు మెడిసిన్స్ లభిస్తున్నాయని అన్నారు. అదేవిధంగా స్టేషనరీ ఐటమ్స్ కూడా లభిస్తాయని కలర్ జిరాక్స్ కూడా ఉంటుందని అన్నారు. అట్లాగే డయాగ్నస్టిక్స్ సర్వీసులు మీ ఇంటి వద్ద వచ్చి హెూమ్ సర్వీస్ చేస్తామని అన్నారు. బ్లడ్, యూరిన్, బీపీ, షుగర్ పరీక్షలు చేస్తామని అన్నారు. మరిన్ని వివరాల కొరకు 7729902765 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా కోరారు.

